

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 18 | జనవరి | 2026 | పేజీలు : 18





నేతల్లో రిజర్వేషన్ పరేషాన్

కలిసొచ్చిన వారి ఇళ్ల లో సందడి

కలిసి రాని వారిలో నైరాశ్యం

అభ్యర్థిత్వం ఖరారు కోసం యత్నాలు

# గిట్లయిపాయె....



**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 17, మేజర్ న్యూస్,** ఎంది... గిట్లయిపాయెనేమే.. ఎట్లన్న ఈ సారి మనం పోటీల ఉంట మనుకుంటే గిట్లయిపాయె అటు పార్టీకి .. ఇటు మనోళ్ల కు అన్నీ చేస్తున్నం కని ... గిట్ల యితదని అనుకోలేదే అని దగ్గరి కార్యకర్తలు అంటుంటే ... ఏం జేస్తం.. మన చేతుల పనా... రిజర్వేషన్ కలిసి రాక పాయె. అన్ని మనం అనుకున్నట్లు అయితయా .. ఏందంటే ఈసారి కౌన్సిలర్ గా పోటీ చేద్దామనుకున్నం అని ఆశావహు నేతలు నిరాశ చెందు తున్నారు. రాజకీయ వారసత్వాన్ని ఈ ఎన్నికల మిగతా 2లో..

## భద్రత విషయంలో రాజీ వద్దు

మేడారంపై పోలీసుల డేగ కన్ను

450 సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన నిఘా

కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన మంత్రి సీతక్క

భద్రత విషయంలో ఎలాంటి రాజీ వద్దు



2 లో

## నేడు మేడారంలో మంత్రి వర్గ సమావేశం

18 సాయంత్రం 4 గంటలకు మేడారం చేరుకోనున్న సిఎం



2 లో

## మున్సిపాలిటీలకు రిజర్వేషన్ లు ఖరారు



2లో..

## ఘనంగా మేడారం మహా జాతర ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రమాణ స్వీకారం

చైర్ పర్సన్ గా ఇరుప సుకన్య సునీల్ దోర

తోలి సారి 13 మంది మహిళ సభ్యులు



3 లో

# గిట్లయిపాయె...

మొదటి పేజీ తరువాయి..

ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావించి పలువురు పెద్దలకు చుక్కెదురైంది. మరో వైపు రిజర్వేషన్ కలిసి వచ్చిన నాయకులు సంబుర పడుతూ ఇక అభ్యర్థిత్వం ఖరారు చేసుకునే ప్రయత్నాలు మొదలు పెడుతున్నారు. సగానికి పైగా స్థానాలు మహిళలకే దక్కనుండటంతో ఆ దిశగా ఎవరిని బరిలలో దించాలనే దానిపై ఇళ్ల లోనూ మంతనాలు చేసుకుంటున్నారు. రిజర్వేషన్ల లెక్కతేలడంతో మున్సిపాలిటీల్లోనూ ఇదే చర్చ జోరుగా సాగుతోంది.

## అభ్యర్థిత్వం ఖరారు కోసం...

మున్సిపల్ వార్డులు, చైర్ పర్సన్ స్థానాలు రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఇక అభ్యర్థిత్వం ఖరారు చేసుకునేందుకు ఆశావహులు సమాయత్తమవుతున్నారు. రిజర్వేషన్ తమకు అనుకూలంగా వచ్చిన నేతలు ఇప్పటికే అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసుకునే దిశగా పావులు కదుపుతున్నారు. తమ పార్టీ పెద్దలను మచ్చిక చేసుకునే పని మొదలు పెట్టారు. అన్న ఈ సారి రిజర్వేషన్ మన సైడే వచ్చిందన్న జర ఇప్పుడైన మమ్మల్ని సూడాలని తమ అభ్యర్థిత్వాన్ని ముందు పెడుతున్నారు. తమ ఓటు బ్యాంక్, పరపతి, కులం, లెక్కలన్నీ ముందే వేసుకుని తమకు అవకాశం దక్కేలా చూసుకుంటున్నారు.

## పార్టీలకు ప్రతిష్టాత్మకం...

ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో ఆటు పోట్లను చవి చూసిన పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో పక్కా వ్యూహంతో ముందుకెళ్లాలని ప్లాన్ చేస్తున్నాయి. అధికార కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్ , బీజేపి మున్సిపల్ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. బల్దియాల్లో పాగా వేసేందుకు ఎలాంటి కార్యచరణ చేపట్టాలనే పక్కా ప్లాన్ రెడీ చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచి జోష్ మీదున్న అధికార కాంగ్రెస్ మున్సిపల్ ఎన్నికల పైనా ధీమాగా ఉంది. గట్టి పోటీ ఇచ్చిన బీఆర్ ఎస్ కూడా మున్సిపాలిటీల్లో తామేం తక్కువ కాదన్నట్లు వ్యూహాలకు పదను పెడుతుంది. ఇక బిజేపి పంచాయతీ ఎన్నికల్లో ఊహించిన దాని కన్న ఎక్కువ బలం పెంచుకుని మున్సిపాలిటీలపై కన్నేసింది. మొతంగా ఉమ్మడి జిల్లాల్లో రాజకీయం రసవత్తరంగా మారింది.

# మున్సిపాలిటీలకు రిజర్వేషన్ లు ఖరారు

హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 17, మేజర్ న్యూస్: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 13 మున్సిపాలిటీ లకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. మహబూబాబాద్ ఎస్టీ మహిళ, గ్రేటర్ వరంగల్ జనరల్, కేసముద్రం ఎస్సీ మహిళ, మరిపెడ జనరల్ మహిళా, తొర్రూర్ జనరల్, డొర్నకల్ ఎస్సీ జనరల్, పరకాల జనరల్, వర్ధన్నపేట జనరల్, భూపాలపల్లి బీసీ జనరల్,ములుగు బీసీ మహిళ, నర్సంపేట బీసీ మహిళా, జనగామ బీసీ జనరల్, స్టేషన్ ఘన్ పూర్ ఎస్సీ జనరల్ కు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి.

# నేడు మేడారంలో మంత్రి వర్గ సమావేశం

తాడ్వాయి జనవరి 17మేజర్ న్యూస్ సూర్య: మేడారం సమ్మక్క సారలమ్మ జాతర లో రాష్ట్ర మంత్రివర్గ కేబినెట్ సమావేశానికి స్థానిక రాష్ట్ర మంత్రి సీతక్క తో పాటు జిల్లా కలెక్టర్ దివాకర,ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ తో పాటు ఉన్నతాధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు నేరుగా సీఎం మేడారానికి చేరుకొనున్నారు. మేడారం చేరుకున్నాక పునః నిర్మించిన గద్దెల వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం హరిత హోటల్లో కేబినెట్ సమావేశంలో పాల్గొననున్నారు.మరుసటి రోజు సోమవారం ఉదయం ఆదివాసి ఆచార సంస్కృతి సంప్రదాయాలతో 200 ఏళ్ల పాటు చరిత్ర నిలిచి ఉండే విధంగా మాస్టర్ ప్లాన్ తో నిర్మించిన సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలపునఃప్రారంభం వేడుకల్లో పాల్గొననున్నారు.సిఎం తో పాటు మంత్రి వర్గం, అధికారులు అంతా రెండు రోజులు మేడారంలో బస చేయాల్సి ఉండగా, 300 మందికి అధికారుల వసతి ఏర్పాట్లు చేస్తున్నారు.మంత్రులు, అధికారుల వసతి కోసం ములుగు,గోవిందరావుపేట, పస్రా, లక్నవరం, రామప్ప ప్రాంతాల్లోని వసతి గృహాలు, ప్రైవేటు హోటళ్లను ముందుగానే అధికారులు బుక్ చేసినట్లు తెలుస్తోంది. సిఎం సహా మంత్రి వర్గం కూడా రెండు రోజులు మేడారంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉండగా,1500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.ముందస్తు జాగ్రత్తలో భాగంగా అధికారులు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్త చర్యలు తీసుకుంటూ బస ఏర్పాట్లు చేస్తున్నారు.మేడారంలో జరుగుతున్న క్యాబినెట్ సమావేశం చరిత్రలో నిలిచిపోనున్నదని ఏజెన్సీ ప్రాంత ప్రజలలో వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ మొదట పిసిసి అధ్యక్షునిగా మేడారం అమ్మవార్ల చెంత నుంచి పాదయాత్ర చేపట్టి ,ముఖ్యమంత్రి అయ్యారని,దీంతో ఆయనకు అమ్మవార్ల కృప ఉంటుందని ఇక్కడ తీసుకున్న నిర్ణయాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# భద్రత విషయంలో రాజీ వద్దు



తాడ్వాయి జనవరి 17మేజర్ న్యూస్ సూర్య: మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా శాంతి భద్రతల ఏర్పాట్లపై రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మేడారంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ను సందర్శించి, అక్కడి నుంచి కొనసాగుతున్న భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.జాతర ప్రాంతం అంతటా సుమారు 450 సీసీ కెమెరాల ద్వారా పోలీసులు కట్టుదిట్టమైన నిఘా కొనసాగిస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు.కమాండ్ కంట్రోల్ సెంటర్లోని భారీ ఎల్ఈడీ స్క్రీన్ల జాతర ప్రాంగణంలో జరుగుతున్న కార్యక్రమాలు, భక్తుల రాకపోకలు, జనసాంద్రత పరిస్థితులను మంత్రి సీతక్క ప్రత్యక్షంగా వీక్షించారు.ఈ సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరిగితే పోలీసులు ఎలా స్పందిస్తారు, ముందస్తు చర్యలు, సన్నాహాలు ఏమిటన్న అంశాలను పోలీస్ అధికారులు మంత్రికి వివరించారు.భద్రత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రతి చిన్న అంశాన్ని కూడా అప్రమత్తతతో పర్యవేక్షించాలని మంత్రి సీతక్క పోలీస్ అధికారులకు స్పష్టంగా ఆదేశించారు.భక్తులు నిర్భయంగా, ప్రశాంతంగా జాతరలో పాల్గొనేలా భద్రతా ఏర్పాట్లు ఉండాలని, పోలీస్ యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్., జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు


# సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

### ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి






పరకాల, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల టౌన్ , పరకాల,నడికూడ మండలాలకు చెందిన 123 మంది లబ్ధిదారులకు 1కోటి23 లక్షల 14వేల 268 రూ విలువ గల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మొత్తం కళ్యాణ లక్ష్మి ద్వారా 2576 మందికి 25కోట్ల 78లక్షల 98వేల816 రూ విలువగల చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు, నేతలు తదితరులు పాల్గొన్నారు





# ఘనంగా మేడారం మహా జాతర ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రమాణ స్వీకారం

### చైర్ పర్సన్ గా ఇరుప సుకన్య సునీల్ దొర

### తొలి సారి 13 మంది మహిళ సభ్యులు

తాడ్వాయి జనవరి 17మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క సారమ్మ మహా జాతర ఉత్సవ కమిటీ చైర్ పర్సన్ తో పాటు 13 మంది మహిళ సభ్యులు ఒక్కరు ఒక్కరు ఎక్స్ ఆఫీసియో మెంబర్ గా శనివారం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) హాజరయ్యారు. దేవా దాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ ఈనెల 28 నుంచి 31 వరకు జరుగు సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర ఉత్సవ కమిటీని నియమిస్తూ ఈనెల 13న ఉత్తర్వులు జారీ చేశారు.దీంతో శనివారం హరిత హోటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మేడారం జాతర కార్యనిర్వాహణ అధికారి వీరస్వామి ఫెస్టివల్ కమిటీ సభ్యుల తో అధికా రికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఇందులో చైర్ పర్సన్ గా ఇరుప సుకన్య సునీల్ దొర, తో పాటు కమిటీ సభ్యులుగా గీకురు భాగ్యలక్ష్మి ,మైప తి రచన,సూది రెడ్డి జయమ్మ ,పాయం రమణ ,చింత చంద్రకళ, పులుసం పుష్పలత, గుంటోజు పావని, పొడెం రాణి, జనగాం గంగా లక్ష్మి, భూక్య వసంత, జజ్జరి మమత ,గంటమూరి భాగ్యలక్ష్మి ,వద్దిరాజు విజయలక్ష్మి లతో పాటు ఎక్స్ ఆఫీసియో సభ్యులుగా సిద్ధబోయిన జగ్గారావు లు ప్రమాణ స్వీకారం చేశారు. అయితే జాతర దేవాదాయ శాఖ ఆధీనములోకి వెళ్లినప్పటి నుండి నేటి వరకు మహిళలకు జాతర ట్రస్టు బోర్డులో సభ్యులుగా మహిళలకు అవకాశం ఇవ్వలేదు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కృషి చేస్తూ అన్ని రంగాలలో ముందుండాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. దీంతో పలువురు ప్రభుత్వ నిర్ణయం సరైనదేనని హర్షం వ్యక్తం చేస్తున్నారు. మహిళలను నియమించడంతో ఈ కమిటీ ప్రత్యేకంగా చరిత్రలో నిలిచిపోతున్నదని పలువురు అభిప్రాయం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో దేవా దాయ శాఖ అధికారులు ,స్థానిక ప్రజాప్రతినిధులు ,వివిధ శాఖల అధికారు లు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజా ప్రతి నిధులు , ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు, పాల్గొన్నారు.





## రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు మహాదేవపూర్ విద్యార్థులు





మహాదేవపూర్ జనవరి 17.మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు మహాదేవపూర్ బాలుర పాఠశాల విద్యార్థులు పి.చిరంజీవి. బి వినయ్ కుమార్ ఎంపికైనారు. ఈ నెల 4వ తేదీన పెద్దపల్లి జిల్లా ట్రినిటి పాఠశాల లో పెద్దపల్లి జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖో ఖో పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన చిరంజీవి, వినయ కుమార్ లను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శిరంగి రమేష్ ,పాఠశాల ప్రధానోపాధ్యా యులు అనిల్ కుమార్ తెలిపారు. ఈ నెలలో 17 నుండి 20 వరకు మహబూబాబాద్ జిల్లాలో జరుగే ఖో ఖో టౌర్నమెంట్ లో పాల్గొన నున్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి,రాజయ్య,దేవేందర్ రెడ్డి, లచ్చయ్య,అనిల్ కుమార్,సమయ్య,షాహజ అనిత కవితలు, కోటేష్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు అభినందించారు.

## గ్రామ సభలో పలు తీర్మానాలు



మహదేవపూర్ జనవరి 17,మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఎడపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామంలోని సమస్యల ప్రజల ద్వారా తెలుసుకొని శానిటేషన్, త్రాగునీటి సమస్య, వెలుగు పథకాలు, విద్యా సదుపాయాలు అంగన్వాడి సేవలు పశు వైద్యం రైతు సంక్షేమం లాంటి సమస్యలు తీర్చే విధంగా పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీలరాణిమాట్లాడుతూ గ్రామంలోని సమస్యలు పరిష్కరిం చేందుకు ప్రజల సూచనలు సలహాలు గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తాయని ఆమె అన్నారు . అనంతరం మోడల్ మహిళ గ్రామపంచాయ తీగా ఎన్నికై మహారాష్ట్రలోని పూణేలో శిక్షణ పొంది వచ్చిన సర్పంచ్ నీలారాణి సాంబయ్య ను పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజమద్దుల కృష్ణ, పంచాయతీ కార్యదర్శి మహేష్, జిపిఓ రాజశేఖర్, వార్డ్ మెంబర్లు పలు శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.




## కొత్త మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా బీసీ మహిళ




ములుగు, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య : మున్సిపాలిటీ, కార్పోరేషన్ల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్న వేళ కొత్తగా ఏర్పాటైన ములుగు మున్సిపాలిటీ పీఠంపై బీసీ మహిళ కూర్చోనుంది. శనివారం మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ తోపాటు చైర్ పర్సన్ రిజర్వేషన్లు కూడా ఖరారు అయ్యాయి. ములుగు మేజర్ గ్రామపంచాయతీతోపాటు బండా రుపల్లి, జీవంతరావుపల్లి గ్రామపంచాయతీలను కలుపుతూ ములుగును మున్సిపాలిటీగా ఏప్రిల్ 5, 2025న ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీలో మొత్తం 20డివిజన్లు ఉండగా వార్డుల వారీగా రిజర్వేషన్ల వివరాలు ఈవిధంగా ఉన్నాయి. 1వ వార్డు ఎస్టీ (మహిళ), 2వ వార్డు ఎస్సీ (జనరల్), 3వ వార్డు జనరల్ (మహిళ), 4వ వార్డు జనరల్ (మహిళ), 5వ వార్డు ఎస్సీ (మహిళ), 6వ వార్డు బీసీ (జనరల్), 7వ వార్డు జనరల్, 8వ వార్డు జనరల్ (మహిళ), 9వ వార్డు జనరల్ (మహిళ), 10వ వార్డు జనరల్ (మహిళ), 11వ వార్డు బీసీ (జనరల్), 12వ వార్డు జనరల్, 13వ వార్డు ఎస్సీ (జనరల్), 14వ వార్డు జనరల్ (మహిళ), 15వ వార్డు బీసీ (మహిళ), 16వ వార్డు జనరల్, 17వ వార్డు బీసీ (జనరల్), 18వ వార్డు బీసీ (మహిళ), 19వ వార్డు జనరల్, 20వ వార్డు ఎస్టీ (జనరల్) గా ఖరారు చేశారు. డివిజన్లు, చైర్మెన్ ల రిజర్వేషర్లు ఖరారు కావడంతో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు కసరత్తు చేస్తున్నారు. అధికార పార్టీతోపాటు ఇతర పార్టీల నాయకులు కూడా తమకు టికెట్ ఖరారు కోసం నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. పార్టీ తరఫున టికెట్ వస్తే ముందుకు వెళ్లడం లేకపోతే స్వతంత్రంగా అయినా బరిలో దిగాలనే ఆలోచన చేస్తున్నారు. బీసీ మహిళకు చైర్ పర్సన్ రిజర్వేషన్ రావడంతో బీసీ వర్గాల్లో ఆశలు చిగురిస్తున్నాయి.




## అథ్లెట్ గా రాణిస్తున్న నిఖిల్ కుమార్

### 51.50కిలోమీటర్ల ఈవెంట్ పూర్తి

### చెన్నైలో ములుగు జిల్లాకు చెందిన క్రీడాకారుడి ప్రతిభ

ములుగు రూరల్, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య : ఒక ఈవెంట్ కాదు మూడు ఈవెంట్లను పూర్తిచేసి ములుగు జిల్లా ప్రతిభను దేశవ్యాప్తం చేశాడు నిఖిల్ కుమార్. ములుగు మండలం సర్వాపూర్ గ్రామానికి చెందిన వజ్జ నిఖిల్ కుమార్ జనవరి 11న తమిళనాడు రాష్ట్రం చెన్నైలో జరిగిన ఐరన్ మ్యాన్ ట్రైయాథ్లాన్ (తొలి ఎడిషన్)లో విజకేతనం ఎగురవేశాడు. 1.5కిలోమీటర్ల స్విమ్మింగ్, 40కిలోమీటర్ల సైక్లింగ్, 10కిలోమీటర్ల రన్నింగ్, మొత్తం కలిపి 51.50కిలో మీటర్ల అత్యంత కఠినమైన ఈవెంట్లను పూర్తిచేసుకొని ప్రతిభ చాటాడు. గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడల్లో రాణిస్తూ యువతకు స్పూర్తిగా నిలుస్తుండడం పట్ల స్థానిక ఎంఈవో తిరుపతి అభినందనలు తెలిపారు. నిరంతర శ్రమ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఉంటే అన్నింటిలో రాణించవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా వజ్జ నిఖిల్ జనవరి 4న ఫ్రెష్ వరక్స్ చెన్నై రన్ పేరిట చెన్నైలో జరిగిన 32కిలోమీటర్ల లాంగ్ రన్ కూడా పూర్తిచేసి మరింత సామర్థ్యాన్ని పెంచుకున్నట్లు మీడియాకు వివరించారు. కాగా, ఈనెల 18న ముంబై మారథాన్ ఆధ్వర్యంలో జరిగే 42.2 కిలోమీటర్ల మారథాన్ లో పాల్గొననున్నట్లు వెల్లడించారు. కాగా, ములుగు జిల్లా నుంచి జాతీయ స్థాయిలో మారథాన్ ఈవెంట్లలో రాణిస్తున్న నిఖిల్ కుమార్ కు స్థానికులు అభినందనలు తెలిపారు.

# భూపాలపల్లి మున్సిపాలిటీ రిజర్వేషన్ల ఖరారు

### లాటరీ పద్ధతిలో రిజర్వేషన్ల ఎంపిక

### 30 వార్డులకు ఎస్టీ 2, ఎస్సి 6, బిసి 7,

### అన్ రిజర్వ్‌డ్15 స్థానాలు కేటాయింపు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 17 మేజర్ న్యూస్ : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు సంబంధించిన రిజర్వేషన్ల ప్రక్రియను శనివారం ఐడీఓసి కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్





రాహుల్ శర్మ లాటరీ పద్ధతిలో ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 30 వార్డులకు గాను ఎస్టీ2, ఎస్సి 6, బిసి 7, అన్ రిజరవ్డ్ 15 స్థానాలు కేటాయించినట్లు తెలిపారు.అలాగే ఎస్టీ వార్డుల్లో 1 మహిళకు,ఎస్సి వార్డుల్లో 3 మహిళలకు,బిసిలకు కేటాయించిన 7 స్థానాల్లో 3 మహిళలకు,అన్ రిజరవ్డ్ 15 స్థానాల్లో 8 మహిళలకు రిజర్వేషన్లు కేటాయించినట్లు వివరించారు.రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వీడియో గ్రఫీ మధ్య లాటరీ పద్ధతిలో నిర్వహించామని, ఈ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా పారదర్శకంగా సాగిందని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వర్ధన్నపేట ,నర్సంపేట మున్సిపల్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

వరంగల్, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని వర్ధన్నపేట , నర్సంపేట మున్సిపాలిటీలకు సంబంధించిన వార్డు రిజర్వేషన్ల ప్రక్రియను శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మున్సిపల్ ఎన్నికల వార్డులకు డ్రా పద్ధతిలో రిజర్వేషన్లను కేటాయించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ 12 వార్డులు,ఎస్టీ : 2, 7, 8 (3)ఎస్సీ : 1, 12 (2)బీసీ : 11(1)జనరల్ : 3, 4, 5, 6, 9, 10(6)50 శాతం మహిళా రిజర్వేషన్ ప్రకారం 2, 4, 5, 9, 10, 12(6) వార్డులు మహిళలకు కేటాయించబడినట్లు తెలిపారు. నర్సంపేట మున్సిపాలిటీ 30 వార్డులు,ఎస్టీ (3) : 12, 13, 16ఎస్సీ (4) : 5, 22, 23, 30బీసీ (8) : 3, 8, 19, 24, 25, 27, 28, 29జనరల్ (15) : 1, 2, 4, 6, 7, 9, 10, 11, 14, 15, 17, 18, 20, 21, 2650 శాతం మహిళా రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిలో 12, 5, 23, 8, 25, 27, 28, 1, 2, 9, 11, 14, 18, 20, 26 లతో కలిపి 15 వార్డులను మహిళలకు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లా డుతూ, రిజర్వేషన్ల ప్రక్రియను ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, వీడియో గ్రాఫీ మధ్య లాటరీ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సుమ, వర్ధన్నపేట,నర్సంపేట మున్సిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్తో పాటు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ బస్సు పాయింట్ స్థలాన్ని పరిశీలించిన మేనేజర్

చిట్యాల, జనవరి 17 మేజర్ న్యూస్: మండల కేంద్రం నుంచి మేడారం జాతరకు నడిచే ఆర్టీసీ బస్సు పాయింటును శనివారం పరకాల బస్ డిపో మేనేజర్ రాం ప్రసాద్ పరిశీలించారు. మేడారం జాతర కు ప్రయాణికులను తరలించడానికి టేకుమట్ల, మొగుల్లపల్లి, చిట్యాల మండలాల ప్రజలకు సౌకర్యార్థంగా మండల కేంద్రంలో ప్రతి జాతరకు బస్సుల స్థలాన్ని ఆయన పరిశీలించారు. బస్ పాయింట్ కి కావాల్సిన సదుపాయాన్ని కల్పించాలని స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మిని కోరారు. మండల కేంద్రంలోని బస్టాండ్





ప్రారంభించాలని కోరగా స్పందించిన డిఎం బస్టాండు ఆవరణలో పరిశీలించి మేడారం జాతర తర్వాత ఈ నూతన బస్టాండు ప్రారంభిస్తామని డి ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, గ్రామ కార్యదర్శి రవికుమార్, వార్డు సభ్యులు తౌటం నవీన్, ఆర్టీసీ సిబ్బంది సాద నంద కుమార్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో చేపట్టాలి

### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రవి

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం

హనుమకొండ, జనవరి 17 ,మేజర్ న్యూస్ సూర్య: గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చేప ట్టాలని అదనపు కలెక్టర్ నెమురు గొమ్ముల రవి అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ఆధ్వ ర్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి,




సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తూ శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులచే జాతీయతా భావం పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు, అధికారులు, ఉద్యోగులకు ఉత్తమ సేవాపురస్కారాల విషయంలో ఉత్తమ సేవలు, పారామీటర్లో సాధించిన ప్రగతిని ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిపై ప్రసంగ పాఠం తయారు చేసేందుకు నివేదిక వెంటనే సమర్పిం చాలన్నారు. పోలీసు శాఖ, హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి పోలీస్ పరేడ్ గ్రౌండ్స్, కలెక్టరేట్ల వద్ద వేదిక డెకరేషన్, మార్చ్ ఫాస్ట్, స్వాతంత్ర్య సమారయోధులకు సన్మానం, సీటింగ్ ఏర్పాట్లు, ఆర్ అండ్ బి శాఖ అధికారుల బారికేడింగ్, విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలను విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు జనరేటర్ ఏర్పాటు, మున్సిపల్ శాఖచే విద్యుదీకరణ, త్రాగునీరు, శానిటేషన్, ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి.గణేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రవి, హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి రాథోడ్ రమేష్, జిల్లా పంచాయితీ అధికారి లక్ష్మి రమాకాంత్, విద్య, వైద్య, విద్యుత్, పోలీసు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**అభివృద్ధి సంక్షేమానికి సమ ప్రాధాన్యం**

**కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**గత బిఆర్ఎస్ పాలకుల వల్లే రాష్ట్రం దివాల**


**జూన్ లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు**

**ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్**



దంతాలపల్లి, జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని, అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తుందని,ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్లో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ 41 మంది,సీఎంఆర్ఎఫ్ 31 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందజేయడంలో నిర్లక్ష్యం, నిర్లిప్తత ఉండకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.గత బిఆర్ఎస్ పాలకుల ప్రభుత్వం వల్లనే ఆర్థిక దోపిడీ,ఆర్థిక నష్టం జరిపి పది లక్షల కోట్లు అప్పులు చేశారు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమం,అభివృద్ధి,రుణమాఫీ, కళ్యాణలక్ష్మి, సిఎంఆర్ఎఫ్, మహాలక్ష్మి లాంటి పథకాలు పార్టీలకు,రాజకీయలకు అతీతంగా అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు.వచ్చే జూన్ నెలలో నియోజక వర్గానికి రెండో విడత 3500 ఇందిరమ్మ వస్తాయని,ప్రతి సంవత్సరం 3500 ఇళ్లకు మంజురుకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని,ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి సొంతింటి కలను నిజం చేయడమే మా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.విద్య, ఉపాధి, ఉద్యోగాలు, ఆరోగ్యం, వ్యవసాయం అన్ని రంగాలలో ప్రజలను సంక్షేమం వైపు నడిపి అభివృద్ధి చేయడం జరుగుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే 65 వేల ప్రభుత్వ ఉద్యోగ నియామాకలు చేపట్టినట్లు త్వరలో కొన్ని నియామకాలు చేపట్టనున్నట్లు, గురుకుల ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థులకు 40 శాతం,200 శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచినట్లు, ఆరోగ్యశ్రీలో ఐదు లక్షల నుండి పది లక్షల వరకు పెంచినట్టు, మరిపెడలో 100 పడకల ఆసుపత్రి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని, మున్సిఫ్ కోర్టు కూడా మంజూరు అయిందని, రాబోవు 30 సంవత్సరాల వరకు నీటి సమస్య రాకూడదని ఆలోచించి తొమ్మిది లక్షల క్యూసెక్కుల నీరు పట్టే ట్యాంకుల నిర్మాణాలు చేపడుతున్నట్లు, మున్సిపాలిటీలకు 100 కోట్లు,రూరల్ మండలాలకు 250 కోట్లతో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తమ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు చేసిన కాంట్రాక్టర్ పనులు కూడా బిల్లులు చెల్లించలేదని, వాటన్నింటినీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాతబకాయ చెల్లిస్తూ చేసిన అప్పులకు వడ్డీలు కట్టుతూ,కొత్త అప్పులు చేయకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి,సంక్షేమంలో ముందుకు తీసుకుపోతున్నారని, గ్రామ పంచాయతీల అభివృద్ధి కొరకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రు.277 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధి దేంగా పనిచేయాలని సూచించారు. మున్సిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ రెండు రోజుల్లో వస్తుందని, మున్సిపల్ ఎన్నికల అనంతరం ఫిబ్రవరిలో ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలుపర్చిన అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ,డిప్యూటీ తహసిల్దార్ శ్రీలత, ఎంపీఓ అప్సర్ పాష, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, ఏఎంసి వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ బట్టు నాయక్, సర్పంచులు పోనోటి బాలాజీ,అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి, ద్వైద సుమలత - వెంకన్న, బేతమల్ల జయరాజు, బొడ్డుపల్లి వెంకన్న, చంద్రావతి, బీరిశెట్టిగూడెం ఉపసర్పంచ్ జెట్టి ఆజాద్ చంద్రశేఖర్,నాయకులు సంపేట రాము గౌడ్,కసిరెడ్డి నవీన్ రెడ్డి,లింగారెడ్డి రాంరెడ్డి గురుపాల్ రెడ్డి కొమ్మినేని సతీష్ శ్రీనివాస్ రెడ్డి,నెమ్మది యాకయ్య,రాములు,మహిళా నాయకురాలు గీర్వాణి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్, హరికృష్ణ,దుండి వెంకటేశ్వర్లు,ఆవుల సురేష్ యాదవ్,చర్లపల్లి వెంకటరమణ, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మరింత వేగవంతం చేయండి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై గృహ నిర్మాణ, ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం**

హనుమకొండ, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ రవి తో కలిసి హనుమకొండ జిల్లా పరిధిలోని మండలాలు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, పరకాల మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై గృహ నిర్మాణశాఖ, ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా మండలాలు, మున్సిపల్ పరిధిలో ఎన్ని ఇండ్లు తుది దశకు వచ్చాయి, మిగతావి ఎన్ని ఏయే దశల్లో ఉన్నాయి, మార్కౌట్ కానివి ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎస్బీఎం, వీబీ-జీ రామ్ జీ (ఉపాధి హామీ) పథకం గుర్తించిన అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వాటికి బిల్లులను చెల్లింపు చేయాలన్నారు. ప్రతి వారంలో పనుల పురోగతి ముప్పై శాతం ఉండాలన్నారు. మార్కౌట్ చేయనివి వెంటనే చేయాలన్నారు. మంజూరై పనులు మొదలు కానివి ఈ నెల 31వ తేదీలోగా అన్ని ప్రారంభం కావాలని, ఇంకా గడువు పొడగింపు లేదని, పనులు మొదలు పెట్టకుంటే రద్దు చేయాలన్నారు. ఎల్ 3 జాబితాలో అర్హులైన వారు ఉన్నట్లయితే పరిశీలించాలన్నారు. మొంథా తుపాన్ కారణంగా ఇండ్లు పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న వారికి ఇండ్లు కేటాయింపు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు, రెండుపడక గదుల ఇళ్ళు, బిల్లుల గురించి గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్దార్థ నాయక్, ఎస్బీఎం, వీబీ- జీ రామ్ జీ పనుల గురించి డీఆర్డీఏ మేన శ్రీను తెలిపారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ డిఈ రవీందర్, కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్,పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ఎంపీడీవోలు, ఏఈలు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో డిఎస్ వెంకన్న



స్టేషన్ ఘనపూర్, (చిల్పూర్),మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోనే చిల్పూర్ మండలం లింగంపల్లి సమ్మక్క జాతర ఏర్పాట్లను ఆర్డీవో డిఎస్ వెంకన్న తహసిల్దార్ విజయకుమార్ తో కలిసి శనివారం పరిశీలించారు.జాతర ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ నవీన్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.



## గృహజ్యోతి లబ్ధిదారులకు శుభాకాంక్షల పత్రాల పంపిణీ

స్టేషన్ ఘనపూర్, జనవరి17,మేజర్ న్యూస్ (సూర్య): ఉన్నతాధికారుల ఆదేశాలతో స్టేషన్ ఘనపూర్ మండలం సముద్రాల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి ,వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు (ఉచిత విద్యుత్) లబ్ధిదారులైన సర్పంచ్ బత్తుల యాదగిరితో పాటు పలువురికి శుభాకాంక్షల పత్రాలు ఏఈ శివకుమార్ సమక్షంలో లైన్ ఇన్స్పెక్టర్ లకావత్ కాలురామ్ శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో లైన్మెన్ సాయిబాబు,ఏఎల్ఎం సురేందర్,లబ్ది దారులు పాల్గొన్నారు.

# సమ్మక్క, సారలమ్మ సినిమా ప్రజాధరణ పొందాలి

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యే చేతుల మీదుగా ట్రైలర్ విడుదల

గణపురం రూరల్ జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మ దివ్య చరిత్ర సినిమాను ఆదరించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి లో సినిమా ట్రైలర్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విడుదల చేశారు స్థానిక సీనియర్ జర్నలిస్టు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ కథ మాటలు పాటలు రచించారు హైదరాబాద్ కు చెందిన రాఘవేంద్రక్రియేషన్స్ పతకంపై నిర్మాతలు జాబిల్లి శివ నాగేశ్వరరావు జాబిల్లి నాగమణి విజయ్ కుమార్ లు ఇవి సంతోష్ కుమార్ స్క్రీన్ ప్లే దర్శకత్వంలో సమ్మక్క సారలమ్మ చరిత్ర చిత్రాన్ని నిర్మిం





చారు సమ్మక్కగా హేమ చేలూరి పగిడిద్ద రాజుగా జాకీ ప్రతాపరుద్రుడిగా పృథ్వీ శిలధరాజుగా శివరంజని ఫేమ్ కీర్తిశేషులు హరి ప్రసాద్ తదితరులు నటించారు సీనియర్ జర్నలిస్టు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ ను నిర్మాత దర్శకులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అభినందించారు. నిర్మాత దర్శకుడు జాబిల్లి శివ నాగేశ్వరరావు సంతోష్ కుమార్ లు మాట్లాడుతూ కమర్షియల్ చిత్రాలు తీస్తే లాభాలతో కూడిన డబ్బు వస్తుందని కాని వనదేవతలు సమ్మక్క సారలమ్మ చరిత్ర ను సినిమా రూపంలో ప్రజలకు అందించి ప్రజల్లో దేవతలపై మరింత భక్తి భావం పెంపొందేలా ఈ చిత్రం తీశామని అన్నారు రేవంత్ సర్కార్ తమ చిత్రాన్ని ప్రజలకు గ్రామస్థాయి నుంచి చూపించాలని విజ్ఞప్తి చేశారు ఈ సినిమా ను ప్రభుత్వం దృష్టికి తెచ్చి సాయం చేయాలని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు కు విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు భద్రతా నిబంధనల పై విద్యార్థులు తెలుసుకోవాలి: సిఐ మల్లేష్

చిట్యాల, జనవరి 17 మేజర్ న్యూస్: రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని స్థానిక సీఐ దగ్గు మల్లేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రోడ్డు భద్రతపై అరైవ్, అలైవ్ పై అవగాహన, ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని, క్రమ శిక్షణతో కూడిన ప్రయాణం ప్రాణాలకు రక్షణ అని పేర్కొన్నారు.






విద్యార్థులు కేవలం తామే కాకుండా, తమ కుటుంబ సభ్యులకు, తల్లిదండ్రులకు రోడ్డు భద్రత, హెల్మెట్ ప్రాధాన్యతను వివరించాలని కోరారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ గోల్కొండ భిక్షపతి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# హైదరాబాద్ బస్సు సర్వీసును పునరుద్ధరించండి

## సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ పరకాల డిపో మేనేజర్ కు విజ్ఞప్తి

గణపురం రూరల్, జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య: గతంలో పరకాల డిపో ఆధ్వర్యంలో నడిపిన హైదరాబాద్ బస్సు సర్వీసును తిరిగి పునరుద్ధరించాలని సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ పరకాల డిపో మేనేజర్ కు విజ్ఞప్తి చేశారు. శనివారం మేడారం మహా జాతర సందర్భంగా గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న తాత్కాలిక డిపో ఏర్పాట్లను పరకాల డిపో మేనేజర్ రాంప్రసాద్ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ఆర్టీసీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాధిక శ్రీనివాసులు పలు సమస్యలను డిపో మేనేజర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా మండల కేంద్రం నుండి ఎక్స్ప్రెస్ బస్సు సర్వీసు లేదని గతంలో పరకాల డిపో బస్సు రాత్రి 9 గంటల అనంతరం హన్మకొండ నుండి బయలుదేరి పరకాల మీదుగా గణపురం నైట్ హాల్ట్ చేసేదని తెల్లవారుజామున 5 గంటలకు గణపురం నుండి హైదరాబాదు వెళ్లేదని ఆ బస్సు సర్వీసు రద్దు కావడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సర్పంచ్ దంపతులు డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మేనేజర్ స్పందిస్తూ ఈ విషయం తమ దృష్టిలో ఉందని త్వరలో బస్సు సర్వీసును పునరుద్ధరిస్తామని



హామీ ఇచ్చారు. మేడారం సందర్భంగా సంత ఆవరణలో ఏర్పాటు చేసే తాత్కాలిక డిపో కోసం అన్ని సౌకర్యాలు కల్పించాలని సర్పంచ్ కు డిఎం విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దంపతులను ఆర్టీసీ డిఎం ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏ డి సి ఆర్ మాణిక్యం మేడారం ఇంచార్జ్ బి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం క్రాంతి ని సన్మానించిన ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి

మల్హర్, జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మండలంలోని చిన్నతూండ్ల గ్రామ నూతన సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గడ్డం క్రాంతి రణదేవ్ శనివారం తాడిచెర్ల ఉపరితల బొగ్గు తవ్వకాలు చేపడుతున్న ఏఎమ్మార్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గా ఎన్నికైన గడ్డం క్రాంతి ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## గ్రామ సర్పంచ్ లకు శిక్షణ



మహాదేవపూర్ జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు ఈనెల 19 నుండి 23 వరకు మొదటి విడత గ్రామపంచాయతీ పరిపాలనపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు మహాదేవపూర్ ఎంపీడీవో రవీంద్రనాథ్ తెలిపారు, జిల్లా కేంద్రంలోని ప్రగతి భవన్ సమీపంలో ఉన్న బీసీ బాలుర,బాలికల వసతి గృహంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.మండలంలోని ప్రతి గ్రామ సర్పంచ్ శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలని వారి వెంట వ్యక్తిగత ఆధార్ కార్డు, ఆధార్ కార్డుతో మొబైల్ కు లింక్ ఉన్న సెల్ ఫోన్ తీసుకువెళ్లాలని తెలిపారు. భోజన వసతి సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నట్లుఎంపీడీఓ రవీంద్రనాథ్ తెలిపారు.

## లారీ డ్రైవర్ పై కేసు నమోదు

మహాదేవపూర్ జనవరి 17.మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో అతివేగాం అజాగ్రత్తగా లారీని నడిపిన డ్రైవర్ పై మహాదేవపూర్ పోలీసులు కేసునమోదు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలంలోని మర్రిబాయ్ తండాకు చెందిన మెగావత్ రాంచరణ్ అనే డ్రైవర్ లారీని మితిమీరిన వేగంతో నడిపినందుకు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## లారీ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఓడేటి భరత్ రెడ్డి

మహాదేవపూర్ జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల లారీ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఓడేటి భరత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం మండల కేంద్రంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికలలో సభ్యులు అధ్యక్షునిగా ఓడేటి భరత్ రెడ్డి తోపాటు గౌరవ అధ్యక్షుడిగా వెన్నపురెడ్డి మహేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రత్న సాయికిరణ్, కార్యదర్శిగా చేకూర్తి వెంకటేష్, కోశాధికారిగా వెన్నపురెడ్డి దేవేందర్ రెడ్డిలను ఏన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు భరత్ రెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ లో ఉన్న సభ్యులకు ఏ సమస్యలు వచ్చినా ముందుండి పరిష్కరించే దిశగా పనిచేస్తానని,లారీ అసోసియేషన్ బలోపేతానికి తాను కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





## వర్ధన్నపేటలో కోర్టు ఏర్పాటుకు

# భవన పరిశీలన

### పరిశీలనలో ప్రధాన జడ్జి సహా స్థానిక ఎమ్మెల్యే బార్ కార్యవర్గం

వరంగల్ లీగల్: 17 జనవరి: మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా పరిధిలోని వర్ధన్నపేటలో జూనియర్ సివిల్ కోర్టు ప్రభుత్వం మంజూరు చేసిన క్రమంలో కోర్టు తాత్కాలిక కోర్టు భవనాన్ని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి విబి నిర్మల గీతాంబా, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుదీర్ సహా కార్యవర్గం శనివారం పరిశీలించారు.ఈ క్రమంలో వర్ధన్నపేట పాత మున్సిపల్ కార్యాలయాన్ని తాత్కాలిక కోర్టుగా ఏర్పాటుచేయడానికి ప్రధాన న్యాయమూర్తి అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు.ఈ క్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో జూనియర్ సివిల్ జడ్జి సహా జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసినందున ప్రజలకు అందుబాటులో న్యాయ సేవలు అందించేందుకు తగిన భవనాన్ని పరిశీలిస్తున్నామని కోర్టును అన్ని వసతులతో హైకోర్టు అనుమతి మేరకు త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు.ప్రభుత్వ స్థాయిలో వర్ధన్నపేట కోర్టు మంజూరుకు కీలక పాత్ర పోషించిన వర్ధన్నపేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు ప్రసంగిస్తూ ప్రజలు చిన్న తగాదాల పరిష్కారం కోసం వరంగల్ జిల్లా కేంద్రం వరకు వెళ్లి రావడం ఆర్థిక భారం, శ్రమతో కూడినదన్న దృష్టితో ప్రజల సౌకర్యార్థం వర్ధన్నపేట పట్టణ అభివృద్ధిలో భాగంగా కోర్టు ఏర్పాటు అవసరాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి సానుకూల స్పందనతో వర్ధన్నపేట ప్రజల తరుపున ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, అన్ని హంగులతో త్వరలోనే కోర్టు ఏర్పాటుకు తగిన సహకారాన్ని అందిస్తానని అన్నారు.ఈ






క్రమంలో బార్ అధ్యక్షులు వలుస సుధీర్ ప్రసంగిస్తూ న్యాయసౌలభ్యం అనేది ప్రజాస్వామ్యానికి పునాదని,న్యాయం ఆలస్యం అయితే అది న్యాయం కాదన్న సూత్రాన్ని దృష్టిలో ఉంచుకుని వర్ధన్నపేట ప్రజలకు సత్వర న్యాయం లభించడానికి కోర్టు ఏర్పాటు సంతోషకరమని త్వరలో కోర్టు ఏర్పాటుతో స్థానిక ప్రజలకు న్యాయం మరింత చేరువ అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ,కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్, వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు ,బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ముసిపట్ల శ్రీధర్ గౌడ్ న్యాయవాది విక్రమ్ గౌడ్, వర్ధన్నపేట మున్సిపల్ కమీషనర్ సుధీర్ ,వరంగల్ కోర్ట్ సీనియర్ సూపరింటెండెంట్ రవికాంత్, డీఎస్పీ వెంకట్నర్సయ్య, ఇతర అధికారులు ,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మండల స్థాయి కబడ్డీ పోటీలు

### ముఖ్యఅతిథిగా సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి డిసెంబర్ 17 మేజర్ న్యూస్): జనగామ పట్టణంలో వడ్లకొండ సర్పంచ్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు బచ్చన్నపేట నర్మెట మండలం స్థాయి నిర్వహించడం జరిగింది. ఈ





కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడారంగాల్లో యువతీ యువకులు చురుకుగా పాల్గొన్నారని గ్రామంలో ప్రతి పండుగకు ప్రజలందరికీ అందుబాటులో ఉండి ముందుండి నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



తొర్రూరు జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని అమ్మాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రాగి తిరుమల చారి ఇటీవల గుండెపోటుతో మరణించారు. వారి కుటుంబ దినస్థితి చూసి నవయుగ యూత్ అధ్యక్షుడు మార్క ప్రకాష్ గౌడ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. స్పందించిన దాతలు, గ్రామస్తులు ముందుకొచ్చి తమ వంతు సమకూర్చిన రూ.32 వేల నగదును శనివారం సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి, మాజీ సర్పంచ్ కడెం యాకయ్య, షాట్ అధ్యక్షులు తీగల కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా షాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ... తిరుమల చారి అకాల మరణంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో నవయుగ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం



రాయపర్తి జనవరి 17(మేజర్ న్యూస్ సూర్య): వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందించడమే లక్ష్యం అని ఎస్ఈ గౌతమ్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొండూరు గ్రామంలో నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా బాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.విద్యుత్ వినియోగదారులు భద్రత నియమాలు పాటించాలని అన్నారు.గ్రామంలో విద్యుత్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఈ దానయ్య, విద్యుత్ శాఖ అధికారులు శ్రీధర్,సబ్ ఇంజనీర్ విక్రమ్,రవీందర్, సారయ్య, రవి,రవీందర్, రమేష్ ప్రభాకర్,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



రాయపర్తి,జనవరి 17(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాలి కుమార్,వెంకన్న తల్లి నాలి సుగుణమ్మ,కోలన్ పల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి జగన్నాథం, వంగాల రాములు ఇటీవల అనారోగ్యాలతో మృతి చెందడంతో శనివారం బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మెన్ టి ఎం కృష్ణమాచార్యులు ,సర్పంచ్ లు పెద్దగొని నాగరాజు, వంగాల ఎల్లమ్మయాకయ్య,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్,రెంటాల గోవర్ధన్ రెడ్డి,మందాటి సుదర్శన్ రెడ్డి,భూక్యా సమ్మయ్య,మండల పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ రాయపర్తి టౌన్ ఉపసర్పంచ్ మచ్చ రమేష్,భాస్కర్,చెడుపాక వెంకట్, నేతావత్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ ఖరారు ప్రక్రియ ని పారదర్శకం గా కలెక్టర్ నిర్వహించారు. జిల్లా లోని జనగామ మున్సిపాలిటీ లోని 30 వార్డు లు, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ లోని 18 వార్డు ల రిజర్వేషన్ ఖరారు లో భాగం గామున్సిపాలిటీ లకు సంబందించి వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ బీసీ ల డెడికేషన్ కమిషన్ ప్రకారం, ఎస్సీ, ఎస్టీలది 2011 జనాభ లెక్కల ప్రకారం, మహిళ రిజర్వేషన్ ను,జీవో 9 ప్రకారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేశామని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్పష్టం చేశారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీవో లు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.







## కుడా సంబంధిత అభివృద్ధి పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

### కుడా చైర్మెన్, వైస్ చైర్మెన్ లతో కలిసి వివిధ అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్ష



హనుమకొండ, జనవరి 17 ,మేజర్ న్యూస్ సూర్య: కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ(కుడా) ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి పై శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో నిర్వహించిన సమావేశం లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి,వైస్ చైర్మన్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భం గా వెయ్యి స్థంబాల ఆలయం లో కొనసాగుతున్న పనులు, భద్రకాళి మాడ వీధులతో పాటు వరంగల్ బస్ స్టాండ్ నిర్మిత తదితర అభివృద్ధి పురోగతిపై సమీక్షిస్తు ఇప్పటివరకు పూర్తి చేసిన పనుల వివరాలను కుడా అధికారులను అడిగి తెలుసుకొని వేగవంతం గా పూర్తి చేయుటకు దిశా నిర్దేశ్యం చేశారు.కార్యక్రమం లో కుడా సి పి ఓ అజిత్ రెడ్డి, ఈ ఈ భీమ్ రావు , సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు

## పరకాల మున్సిపల్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ల డ్రా తీసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపల్ కు సంబంధించిన 22 వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో పరకాల మున్సిపల్ పరిధిలోని 22 వార్డు స్థానాలకు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ పద్ధతిన రిజర్వేషన్లకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ డ్రా తీశారు. డ్రా తీసిన వార్డుల రిజర్వేషన్ల జాబితాను కలెక్టర్ ప్రకటించారు. 1వ వార్డు అన్ రిజర్వ్డ్, 2వ వార్డు జనరల్ మహిళ, 3వ వార్డు బీసీ మహిళ, 4వ వార్డు ఎస్సీ మహిళ, 5వ వార్డు బీసీ మహిళ, 6వ వార్డు జనరల్ మహిళ, 7వ వార్డు అన్ రిజర్వ్డ్, వార్డు అన్ రిజర్వ్డ్, 9వ వార్డు అన్ రిజర్వ్డ్, 10వ వార్డు జనరల్ మహిళ, 11 వ వార్డు ఎస్సీ జనరల్, 12వ వార్డు జనరల్ మహిళ, 13వ వార్డు జనరల్ మహిళ, 14వ వార్డు జనరల్ మహిళ, 15వ వార్డు బీసీ జనరల్, 16వ వార్డు బీసీ జనరల్, 17వ వార్డు ఎస్సీ మహిళా, 18వ వార్డు జనరల్ మహిళ, 19వ వార్డు ఎస్సీ జనరల్, 20వ వార్డు ఎస్టీ జనరల్, 21వ వార్డు ఎస్సీ జనరల్, 22వ వార్డు బీసీ మహిళ కు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య గత రిజర్వేషన్లు, ప్రస్తుత రిజర్వేషన్ల కేటాయింపు గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నెమురుగొమ్ముల రవి, పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ.వి. శ్రీనివాసరావు, ఆర్పి జయంత్ లాల్, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, రజనీకాంత్, ప్రవీణ్ కుమార్, సయ్యద్ ఫైజుల్లా, రాజు, వెంకట్, నేహాల్, శ్రీనివాస్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ నాగరాజు ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి,జనవరి 17(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని మొరిపిరాల గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పెద్దగోని నాగరాజు ను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహాయ సహకారాలతో అభివృద్ధిపరిచేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్,రెంటాలా గోవర్ధన్ రెడ్డి, మందాటి సుదర్శన్ రెడ్డి,భూక్య సమ్మయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్, రాయపర్తి గ్రామ ఉపసర్పంచ్ మచ్చ రమేష్,చెడుపాక వెంకట్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ల శిక్షణ విజయవంతం చేయాలి

### నాలుగు విడతల్లో 317మంది సర్పంచ్ లకు ట్రైనింగ్

### జేడీ టిజిఆర్డి - యస్. ప్రసున రాణి

గీసుగొండ జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య)జిల్లాలో నిర్వహిస్తున్న నూతన సర్పంచుల 5 రోజుల శిక్షణ ను టి ఓటి లు,ఎంపిడిఓలు,పంచాయితి రాజ్ అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని టిజి ఆర్డి తెలంగాణ గ్రామీణాభివృద్ధి శిక్షణ సంస్థ జాయింట్ డైరెక్టర్ యస్ ప్రసూన రాణి అన్నారు.గంగదేవిపల్లి లోని ట్రైనింగ్ సెంటర్ ను జిల్లా అధికారులతో కలిసి శనివారం ఆమె సందర్శించి పలు సూచనలు చేశారు.జిల్లా లోని 11 మండలాల నుండి 317 మం ది సర్పంచులకు నాలుగు విడతల్లో ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా పంచాయితి అధికారి కటకం కల్పన వివరించారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు వారి గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసుకొనుటకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడు తుందని ప్రసూన రాణి అన్నారు.100 శాతం సర్పంచులు శిక్షణకు హాజరయ్యే విధంగా ఎంపీడీపీలు,ఎంపీఓ లు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా పరిషత్ సిఈఓ రాం రెడ్డి,జిల్లా పంచాయితి అధికారి కటకం కల్పన,ఎంపిడిఓ వెన్న,కృష్ణవేణి,టి వో టి లు మలోత్ శంకర్,లెక్కల అరుంధతి,పాక శ్రీనివాస్ లు,కూచన ప్రకాశ్,చంద్ర కాంత్,జిల్లా ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమౌళి,సర్పంచ్ కూసం స్వరూప రమేష్,క్లస్టర్ ఆపరేటర్ వేల్పుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్ విగ్రహ భూమి పూజకు రండి



గీసుగొండ జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య)కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం జాతర వద్ద శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్న సందర్భంగా భూమి పూజ కార్యక్రమానికి తెలంగాణ గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్,ఓ బి సి రాష్ట్ర మాజీ చైర్మన్ కత్తి వెంకట స్వామి గౌడ్ గారిని తెలంగాణ గౌడ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ కలిశారు.ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ భూమి పూజకు రావాల్సిందిగా వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, రాష్ట్ర నాయకులు నాళం సంపత్ గౌడ్, చెంగల ఏకాంబరం గౌడ్,టైగర్ రమేష్,ధోమ్మటి రాజు గౌడ్,కక్కెర్ల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ సమస్యకు ఎమ్మార్వో జరుగుతూ పరిష్కారం

పర్వతగిరి ( జనవరి 17సూర్య న్యూస్ : పర్వతగిరి మండలంలోని ఎమ్మార్వో వెంకటస్వామి చొరవతో పర్వతగిరి గ్రామ శివారులో సర్వేనెంబర్ 541 వ్యవసాయ భూమి 2..10 ఎకరాలు (రెండెకరాల 10 గుంటల )భూమి చీదురు సాయిలు పేరిట ఉండగా ఆయన 2011న మరణించగా అనంతరం ఆయన కుమారుడు చీదురు ఏకాంబరం హైదరాబాద్ లో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తూ పక్షపాతం బారిన పడి తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో ఆర్థికంగా బలహీనత స్థితిలోకి వెళ్లారు .ఈ కారణంగా తన తండ్రి ఆస్తి సంబంధించిన వారసత్వ మార్పిడి ప్రక్రియ గత 15 సంవత్సరాలుగా పూర్తి చేసుకోలేకపోయారు. ఇటీవల బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మార్వో దృష్టికి తీసుకురాగానే ఆయన స్పందించి దరఖాస్తుదారుడు పరిస్థితిని స్వయంగా అర్థం చేసుకొని భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు నమోదు చేయించి అన్ని రికార్డులను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ పూర్తి చేసే అత్యంత వేగంగా పట్టా మార్పిడి పూర్తి చేశారు . పాసుబుక్ అధికారికంగా ఎమ్మార్వో ఆఫీసు నందు శనివారం అందజేశారు. ఈ విషయం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.




## బ్లాక్మెయిల్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం : సి.ఐ. మల్లేష్



చిట్యాల, జనవరి 17 మేజర్ న్యూస్: అక్రమాలకు పాల్పడుతూ, తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి పోలీసులపై తప్పుడు ఆరోపణలతో బ్లాక్ మెయిల్కు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మల్లేష్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.గత ఏడాది నవంబర్ చివరి వారంలో మండల కేంద్రంలో శివాజీ విగ్రహం వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో మోటార్ సైక్లి వచ్చిన మోత్కూరు నరేష్ ని ఆపి బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయగా, 473 రీడింగ్ తీవ్ర స్థాయిలో మద్యం మత్తు వచ్చింది. వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 5 లీటర్ల గుడుంబా లభ్యమైందని తెలిపారు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు, అక్రమంగా గుడుంబా తరలిస్తున్నందుకు మరియు మద్యం మత్తులో వాహనం నడిపినందుకు గాను చింతకుంట రామయ్య పల్లికి చెందిన మోత్కూరు నరేష్, సాద రాములుల పై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు సిఐ చెప్పారు. నిందితుడు అంబేద్కర్ విగ్రహం వద్ద పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తన వాహనాన్ని కావాలనే ఇవ్వడం లేదని తప్పుడు ఆరోపణలు చేశారు. ఈ విషయంలో కొంత మంది వ్యక్తులు తమ రాజకీయ స్వలాభం కోసం, పోలీసులకు రాజకీయ నాయకులతో సంబంధాలు అంటగడుతూ స్టేట్మెంట్లు ఇవ్వడాన్ని సి.ఐ. తీవ్రంగా ఖండించారు. పోలీసు శాఖ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న వ్యక్తులపై న్యాయ సలహా తీసుకొని కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సమానమే. పగలు, రాత్రి ప్రజల రక్షణ కోసం పని చేసే అధికారులను రాజకీయాల్లోకి లాగడం తగదు. రాజకీయ విభేదాలు ఉంటే చూసుకోవాలి, విధి నిర్వహణ లో ఉన్న పోలీసులను ఇబ్బందులకు గురి చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. ప్రజలు వాస్తవాలను గ్రహించాలని, చట్టవ్యతిరేక పనులకు పాల్పడే వారికి సహకరించవద్దని సి.ఐ. మల్లేష్ అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ శ్రావణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజా బాట

### సర్పంచ్ - వజ్ర రాజు




గీసుగొండ జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య)విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రజా బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కొనయమాకుల సర్పంచ్ వజ్ర రాజు అన్నారు.శనివారం కొనయమాకుల గ్రామంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గృహ జ్యోతి,వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కు సంబంధించిన పత్రాలను లబ్ధిదారులకు సర్పంచ్ వజ్ర రాజు,లైనమేన్ శ్రీనివాస్ గ్రామస్తులకు అందజేశారు.కార్యక్రమంలో మాజి సర్పంచ్ డోలే రాజేశ్వర్ రావు, ఉపసర్పంచ్ పీసాల రాజేశ్వర్ రావు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూర్గుల వెంకటేష్,మాజి కో ఆప్షన్ ఎండీ రహీం, రైతులు గుండెకారి సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సేవ్ మేడారం




**ప్లాస్టిక్ రహిత మేడారం అందరి లక్ష్యం కావాలి**

**ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నర్సింహా మూర్తి**

**ప్లాస్టిక్ ని నివారించాలని మేడారం లో ప్లేకారడ్స్ తో ప్రదర్శన**

**మేడారం అభివృద్ధి కి పాటు పడుతున్న**

**రేవంత్ ప్రభుత్వానికి ధన్యవాదాలు**

**ఆదివాసీల చరిత్రను శాశ్వతం ఘనత మంత్రి సీతక్కదే**

వెంకటాపురం నాగూరు జనవరి 17 సూర్యా మేజర్ న్యూస్: దక్షిణ భారత దేశ కుంభమేళా పేరుగాంచిన మేడారం నేడు ప్లాస్టిక్ విష కౌగకలిలో చిక్కుకున్నదని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నర్సింహా మూర్తి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సేవ్ మేడారం నినాదం తో ప్లేకార్స్ తో శనివారం మేడారం వీధుల్లో తిరిగినారు. మేడారం లోని కొంగల మడుగు డంపింగ్ యార్డ్ ని పరిశీలించినారు. అనంతరం సేవ్ మేడారం నినాదాలు చేస్తూ ప్లేకారడ్స్ తో ప్రదర్శన చేశారు. మీడియా తో మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు అవచ్చిన మేడారం చరిత్రని అభివృద్ధిని విస్మరించారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదివాసీల చరిత్రను ప్రపంచానికి తెలిసేలాగా మరో వెయ్యేళ్ళు సుస్థిరం చేసినరాని అన్నారు. అందుకు ప్రభుత్వానికి కృతజనతలు తెలిపారు. కానీ మేడారం లో ప్లాస్టిక్ వ్యర్ధాలు పెరిగిపోతున్నాయని అన్నారు. మేడారం లో పర్యావరణం దెబ్బతింటోంది అన్నారు. ప్లాస్టిక్ కారణంగా వన్య ప్రాణులు చనిపోతున్నాయన్నారు. భూ గర్భ జలాలు,, వాయు కాలుష్యం పెరుగుతోంది అని అన్నారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ ఆదేశాలు జిల్లా పంచాయతీ అధికారి లెక్క చేయక పోవడం శోచనియ్యం అన్నారు. కోట్లాది మంది భక్తులు వచ్చే జాతరలో పరిశుభ్రత కరువైందని తెలియజేశారు. ప్లాస్టిక్ రహిత మేడారం ప్రభుత్వ నినాదం అధికారుల నిర్లక్ష్యం తో నీరు గారుతొందన్నారు. ఎక్కడ చుసిన ప్లాస్టిక్ కనపడుతోంది అన్నారు. ప్లాస్టిక్ ని, గాజు సీసాలను వేరు చేయడం లేదని విమర్శించారు. ప్లాస్టిక్ ను తగల బేడుతున్నారని, అలా చేయడం కారణంగా కర్బన్ వాయువులు గాలిలో కలిసి కాన్సర్, ఊపిరి తిత్తుల సమస్యలు, గుండె సంబంధిత వ్యాధులు వస్తున్నాయని అన్నారు. జన ఆవాసాలకు ఆశ్రమ పాఠ శాలకు సమీపంలో డంపింగ్ యార్డ్ పెట్టడం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదురుకుంటున్నారని తెలిపారు. అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పర్యావరణం తో వన్యాప్రాణులు అంతరించి పోతున్నాయని మండిపడ్డారు. గ్రీన్ ఫండ్ పేరుతో వాహనాల వద్ద డబ్బులు వసూలు చేసి అడవిలో పేరుకు పోయిన ప్లాస్టిక్ వ్యర్థలాను తొలిగించడం లేదని ఆరోపించారు. మేడారం జాతర సమయం లో హడావిడి గా నిర్ణయాలు తీసుకోని తప్పిదాలకు కారణం అవుతున్నట్లు తెలిపారు. జాతరకు ముందే స్వయం సహాయక సంఘాలకు పేపర్ బ్యాగ్స్, జూట్ బ్యాగ్స్, ఆకుల ఇస్తారు లు తయారీ చేసే విధంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలన్నారు. ఐదు రాష్ట్రాల నుండి జాతరకు వస్తున్నందున ప్రసారా మాధ్యమాల ద్వారా అన్ని భాషల్లో మేడారం ప్లాస్టిక్ తీసుకు రావొద్దని, పేపర్, బట్ట సంచులు ఉపయోగించాలని ప్రచారం చేయాలని ప్రభుత్వానికి సూచించారు. జాతర సమయం లో ప్లాస్టిక్ నియాత్రణ నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు . జిల్లా పంచాయతీ అధికారి తన తీరు మార్చుకొని పచ్చదనం పరిశుభ్రత మీద ద్రుష్టి పెట్టాలని అన్నారు. ఆదివాసీ నవనిర్మాణ సేనా జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్, కుంజ మహేష్, మోడెం నాగరాజు, వాసం నారాయణ, శ్యామల గోపి నాద్, పోతురాజు, అజయ్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ పార్టీ ఆశీర్వదించి టికెట్ ఇస్తే బరిలో ఉంటా



స్టేషన్ ఘనపూర్, జనవరి17, మేజర్ న్యూస్ (సూర్య) : చిన్నప్పటి నుంచే..జనగామ జిల్లా చిలుపూర్ మండలం కృష్ణాజిగూడెం గ్రామానికి చెందిన శీలం శ్యామ్ 1988వ సంవత్సరంలో శాంత-చంద్రయ్య దంపతులకు జన్మించారు. శ్యామ్ పదో తరగతి వరకు భద్రాద్రి కొత్తగూడెంలో చదువుకున్నాడు. హన్మకొండ లోని గవర్నమెంట్ జూనియర్ కళా శాలలో ఇంటర్



మీడియట్, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో డిగ్రీ పూర్తి చేశారు. శ్యామ్ చిన్నతనం నుంచే చదువులో ముందుండేవాడు. తోటి విద్యార్థులతో కలిసి మెలిసి ఉంటూ ఉన్నత విద్యనభ్యసించే సమ యంలోనే నాయకత్వ లక్షణాలను పుణికి పుచ్చుకున్నాడు. ఎవరైనా స్నేహితుడికి ఆపద వచ్చిందంటే అందరికంటే ముందుండి సాయం చేసేవాడు.తెలంగాణ ఉద్యమానికి ఆకర్షితులై ప్రత్యేక తెలంగాణ కోసం జరుగుతున్న పోరాటానికి అతడు ఆకర్షితులయ్యారు.పాఠశాల వయసులోనే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో పాటు తెలంగాణ చరిత్ర చదివి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో రాజకీయాలకు ఆకర్షితుడయ్యాడు. తను చదువుకున్న సమయంలోనే రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో తోటి విద్యార్థులతో కలిసి హైదరాబాద్ ఉస్మా నియా యూనివర్సిటీలో పెద్ద ఎత్తున పోరాటంలో పాల్గొన్నాడు. కాలేజీ లో చదువుతున్నప్పుడు సకల జనుల సమ్మె,వంటా వార్పులాంటి అనేక పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఈ క్రమంలోనే ఆయన రాజకీయాల్లోకి అడుగు పెట్టాడు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం అధినేత కేసీఆర్ తో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు,మాజీ ఎంపీ కవితతో పాటు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితర నాయకులు మేచ్చుకున్నారు. పార్టీ ఇచ్చిన ప్రతి పోరాటంలో చురుగ్గా పాల్గొనేవాడు. 2009 నుంచి నేటి వరకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు నిబద్ధతతో పనిచేసిన శ్యామ్ అందరి మన్ననలు పొందాడు.2009 లో నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరి నేటి వరకు పార్టీకోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు.కావున స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలోని ఒకతటవ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయడానికి బీఆర్ఎస్ తరుపున టికెట్ ఆశిస్తున్నారు.టికెట్ ఇస్తే పోటీలో ఉండడానికి ఉత్సాహం చూపిస్తున్నట్లు శ్యామ్ తెలిపారు.

## ఈనెల 20, 21 తేదీల్లో సీఎం కప్ క్రీడలు

## ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్

గణపురం రూరల్, జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 20 ,21 తేదీల్లో మండలంలో సీఎం కప్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ స్థాయి క్రీడలు గణపురం క్లస్టర్ గ్రామాలైన బుర్రకాయల గూడెం గణపురం, బుద్ధారం, సీతారాంపూర్, కొండాపూర్, ధర్మారావుపేట, గాంధీనగర్, మైలారం, నగరంపల్లి గ్రామాల్లో 20 న నిర్వహించడం జరుగుతుందని చెల్పూర్₹క్లస్టర్₹ గ్రామాలైన చెల్పూర్ , బస్వరాజు పల్లి, అప్పయ్యపల్లి, గొల్లపల్లి, లక్ష్మారెడ్డి పల్లి, వెంకటేశ్వర్ల పల్లి, కరకపల్లి, పరశురాం పల్లి గ్రామాల్లో 21న ఉంటుందని ఆసక్తిగల క్రీడాకారులు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో కబడ్డీ ,ఖో ఖో, వాలీబాల్, పుట్ బాల్, యోగ, అథ్లెటిక్స్ క్రీడల్లో పోటీలను నిర్వహించడం జరుగుతుంది. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు తమ పేర్లను తమ ఆధార్ కార్డు ఫోటోతో పాల్గొనే క్రీడాంశాలలో ఆన్ లైన్ లో https://satg.telangana.gov.in రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎంపీడీవో భాస్కర్ తెలిపారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి దుప్పట్ల పంపిణీ



జఫర్ ఘడ్, జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య: శనివారం జఫర్గడ్ మేజర్ గ్రామపంచాయతీ సిబ్బంది కి లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ కుల్ల మోహన్ రావు చేతుల మీదుగా దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ పొన్నాల సంయుక్త మాట్లాడుతూ చలికాలం దృష్టిలో పెట్టుకుని గ్రామపంచాయతీ సిబ్బందికి దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని అన్ని గ్రామాలలో ఏర్పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అంచురి యుగంధర్ ట్రెజరర్ మెరుగు బాలరాజు వైస్ ప్రెసిడెంట్ మంచాల ఎల్లయ్య చాటర్ మెంబర్ బజ్జూరి సంతోష్ కుమార్ ఐ టి కోఆర్డినేటర్ పట్టపురి శ్రీకాంత్ జి ఎల్ టి కోఆర్డినేటర్ రొడ్డ రాజు పి.ఆర్.ఓ శ్రవణ్ కుమార్ గారు డైరెక్టర్ సోమేశ్వర్ ఎల్ ఈ ఓ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు జైంట్ ట్రెజరర్ నల్లబియ్యం గురురాజు డైరెక్టర్ మదన్మోహన్ తదితరు పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబును విమర్శించే స్థాయి పుట్ట మధుకు లేదు

మహాముత్తారం జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండల కేంద్రంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో, ప్రెస్ మీట్ నిర్వహించారు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నాయకులు మాట్లాడుతూశ్రీధర్ బాబు గారిని విమర్శించే అంతటి స్థాయి పుట్ట మధుకి లేదు యావత్ మంథని నియో జకవర్గం ప్రజల విశ్వాసం తో గెలిచిన నాయకుడు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను మంథని నియోజకవర్గంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేస్తూన్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కేవలం ప్రజల్లో తన ఉనికిని కాపాడుకోవడం కోసం తప్పుడు ఆరోపణలతో పబ్బం గడుపుతున్న పుట్ట మధు గతంలో ఎమ్మెల్యేగా గెలవక ముందు కనీసం ఉండడానికి ఇల్లు కూడా లేని పుట్ట మధుకి కోట్లతో కట్టించుకున్న రాజ గృహ అనే భవనం ఎలా వచ్చింది కోట్లతో కుడుకున్న ఆస్తులు ఎలా సంపాదించారో ప్రజలకి తెలియజేయాలి. కోరారు పుట్ట మధుకి ఒకటే సూటి ప్రశ్న. మీరు శ్రీధర్ బాబు విమర్శించే ముందు మీరు ఎవరు పెట్టినా బిక్షతో రాజకీయ భవిష్యత్తు ప్రారంభించారో నీ మనస్సాక్షిని అడుగు పుట్ట మధు నీ మాదిరిగా జిత్తులమారి నక్క వేశాలు మరెవ్వరికీ రావు... అధికార దాహంతో పదవికోసం నీలాగా పుటకో పార్టీ మార్చే నాయకుడు కాదు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వారి జీవితాన్నే మంథని నియోజకవర్గ ప్రజలకి అంకితం చేశారు.ఆ విషయం ప్రజలకి తెలుసు కాబట్టే శ్రీధర్ బాబు ప్రజలు గెలిపించారు, భవిష్యత్తులో గెలిపిస్తారు నీ లాగా హత్య రాజకీయాలు చేసే పేరు చరిత్ర మా నాయకుడు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు లేదు. మహముత్తారం మండలానికి నువ్వు చేసిన అభివృద్ధి ఏది లేదు.. కాంగ్రెస్ క్యాడర్ తో రా నీకు చూపిస్తాం మహముత్తారంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేసిన, చేస్తున్న అభివృద్ధి పనులు పుట్ట మధు నువ్వోక లోకం తెలియని కాకివి, అందుకే అడ్డగోలుగా శ్రీధర్ బాబును మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నావు. ఇచ్చిన మాటకి కట్టుబడి ఉండటమే మా నాయకుడు గొప్పతనం. పుట్ట మధు నువ్వు ఇలాంటి ఎన్ని ప్రచారాలు చేసిన మంథని నియోజకవర్గ ప్రజలు నమ్మరు. నువ్వోక జోకర్వి అనేది మంథని నియోజకవర్గంలో అందరికీ తెలుసు కాబట్టి



ఇప్పటికైన నువ్వు నీ పద్ధతి మార్చుకుంటే బాగుంటుందని హితువు పలికారు ఈ కార్యక్రమంలో, మహా ముత్తారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, కొండగొర్ల బాపు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశిరాజ్, ఏ ఎం సి డైరెక్టర్ పాగే రాజయ్య,మీనాజీపేట గ్రామ సర్పంచ్, గంట్ల ఉమా దేవేందర్ రెడ్డి, గండి కామారం సర్పంచ్ సత్యం, రెడ్డిపల్లి సర్పంచ్, సగులం సుగుణ నరసింహ, సింగారం సర్పంచ్ బెల్లంకొండ సమ్మయ్య, పోలంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు, రామినేని వెంకటరాజాం, స్థంభంపల్లి ఇఇ;మాజీ సర్పంచ్, జాడి రాజయ్య, మహా ముత్తారం ఉపసర్పంచ్ రాం నేని, పూజిత, ప్రధాన కార్యదర్శి మే కల మల్లయ్య, మహిళా మండల, ఉపాధ్యక్షురాలు, బౌతు రమ్య,సీనియర్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్,తాటి, పోచయ్య, కొండ రామచంద్రం, నూకల రవి, సంది సుధాకర్ రెడ్డి, నీలం రవి, యువజన కాంగ్రెస్ నాయకులు మంతెన వెంకటేష్, కొండ గొర్ల అశోక్, మంద జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పంకెన లో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం

### రోడ్డు భద్రత నియమాల పై

### రాత పరీక్ష నిర్వహించిన- ఎస్ఐ పలిమేల

### సైబర్ క్రైమ్ పై గ్రామస్థులకు అవగాహన కల్పించిన - ఎస్ఐ



పలిమెల జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామంలో ఎస్ఐ రమేష్ ఆధ్వర్యం లో అరైవ్ అలైవ్ కార్యక్రమం బాగంగా రోడ్డు భద్రత నియమాల పై పంకెన గ్రామంలోని రాత పరీక్ష ను శనివారం రోజున నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అర్రైవ్ అలైవ్ కార్యక్రమం లో బాగంగా మండల ఎస్ఐ రమేష్ పంకెన గ్రామం ను సందర్శించి రోడ్డు భద్రత నియమాల పై గ్రామంలోని యువతకు కేజీబీవీ లో రాత పరీక్ష నిర్వహించిన అనంతరం ఎస్సై రమేష్ మాట్లాడుతూ రోడ్డుపై వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నిర్ణీత వేగం మించి వాహనాలు నడపరాదని, సీటు బెల్ట్ ధరించాలని, జీబ్రా క్రాసింగ్ దగ్గరే రోడ్డు దాటాలని, ట్రాఫిక్ నియమాలపై యువతకు అవగాహన కల్పించిన అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన పంకెన గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం మాట్లాడుతూ యువత తొందరగా నిర్ణీత స్థలానికి చేరాలనే ఆలోచనతో అతివేగంగా వెళుతున్నారని నిర్ణీత సమయాని కంటే ముందే బయలుదేరి నిర్ణీత వేగంతో ప్రయాణించాలని, ద్విచక్ర వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని



అన్నారు. అనంతరం ఎస్ఐ యువతకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి ఏదైనా సైబర్ నేరానికి గురైతే గంట లోపు 1930 కి సమాచారం ఇవ్వాలని, ఆన్లైన్లో వచ్చే అనవసర లింకులను ఓపెన్ చేయొద్దని, ఓటీపీల సమాచారం ఇతరులతో పంచుకోవద్దని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని పోలీసులు గ్రామ యువకులతో, వాహన దారులతో కలసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం, ఉప సర్పంచ్ మేకల రాజక్క, వార్డు సభ్యులు, కేజివిబి స్పెషల్ ఆఫీసర్ మహేశ్వరి, కార్యదర్శి శ్రీధర్ మరియు గ్రామ యువత పాల్గొన్నారు.



## గృహజ్యోతి, లబ్ధిదారులకు రైతులకు సంక్రాంతి శుభాకాంక్షల లేఖల పంపిణీ

జఫర్ ఘడ్, జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని షాపల్లి గ్రామంలో సర్పంచ్ తాళ్లపల్లి సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది ఇంటింటికి తిరిగి గృహజ్యోతి వ్యవసాయ విద్యుత్ విని యోగదారులకు శుభాకాంక్షలు లేఖలను పంపిణీ చేశారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంపై అవగాహన కల్పిస్తూ ఉప ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పంపిన నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు లేఖలను అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది లక్ష్మారెడ్డి వాసు వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# జాతరకు వచ్చే భసక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి



### నియోజకవర్గ పరిధిలోని 6 జాతరలలో హైమాక్స్ లైట్లు మంజూరు చేసిన ఎంపీ డా. కడియం కావ్య

### జాతరలోపు పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు

స్టేషన్ ఘనపూర్, జనవరి 17,మేజర్ న్యూస్(సూర్య):ఈ నెల 10వ తేదీన స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని రైతు వేదికలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని మినీ సమ్మక్క సారలమ్మ జాతరల ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో జాతర ప్రాంతాలలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య , మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులతో, జాతర కమిటీ సభ్యులతో, సర్పంచులతో చర్చించారు.ఈ మేరకు జాతర ప్రాంతాలలో ఫార్మేషన్ రోడ్లు, విద్యుత్, త్రాగు నీరు, పారిశుధ్యం వంటి పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. ఈ సమీక్షలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్టేషన్ ఘనపూర్ మండలంలోని జిట్టేగూడెం, ఇప్పగూడెం, చిల్పూర్ మండలం లోని గార్లగడ్డ తండ, లింగంపల్లి, శ్రీపతిపల్లి, చిల్పూర్ మినీ సమ్మక్క సారలమ్మ జాతరలలో ఎంపీ నిధుల ద్వారా హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు 6జాతరలలో 9లక్షల రూపాయలతో 6హైమాక్స్ లైట్లను మంజూరు చేయించారు. ఈ హైమాక్స్ లైట్లను జాతర లోపు ఏర్పాటు చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంబంధిత అధికారులను, జాతర కమిటీలను ఆదేశించారు. 25వ తేదీలోపు అన్ని పనులు పూర్తి చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

# పంకెన గ్రామంలో సీఎం కప్ క్రీడలు ప్రారంభం

### క్రీడా పోటీల కు ఘనంగా ఏర్పాటు చేసిన - పంకెన సర్పంచ్

### క్రీడా పోటీల టాస్ వేసిన - ఎస్ఐ పలిమెల

పలిమెల జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం పంకెన గ్రామ పంచాయతీ పరిధిలో సీఎం కప్ కార్యక్రమం లో బాగంగా గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం క్రీడా ప్రాంగణం లో ఘనంగా ఏర్పాట్లు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2026 క్రీడలను పంకెన గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం క్రీడా ప్రాంగణం లో ఘనంగా ఏర్పాట్లు నిర్వహించి వార్డు మెంబర్లతో కలిసి పోటీ జట్టుల క్రీడాకారులను పరిచయం చేసుకొని ముఖ్య అతిథిగా మండల ఎస్ఐ రమేష్ ఆహ్వానించి వారితో క్రీడా ప్రాంగణం లో టాస్ వేసి సర్పంచ్ పాగె వైకుంఠం కబడ్డీ, వాలీబాల్ క్రీడను ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామస్థాయిలో బాగా రాణించే ఆటగాళ్లు రాష్ట్రస్థాయి వరకు వెళ్లే అవకాశం ఈ సీఎం కప్పు పోటీల్లో కలదని కావున ప్రతి ఒక్కరూ వారి వారి విభాగాల్లో పాల్గొనాలని వారు





ఊరికి, మండలానికి మంచి పేరు తెచ్చేలా రాణించాలని కోరారు. పంకెన సర్పంచ్ పాగె వైకుంఠం మాట్లాడుతూ క్రీడలు ఆటగాళ్ల శరీరక మరియు మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని కావున ప్రతి ఒక్కరు ఏదో ఒక ఆటలో ప్రావీణ్యం పొందాలని, క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీధర్ వార్డ్ మెంబర్స్ పాగె సంతోష్, ఎండీ దస్తగిరి, ఎర్ని క్రిష్ణ, బొచ్చు తిరుపతి, ఎర్ని కాంతక్క, పీటీ కల్గూరి. శేఖర్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంతోనే సంక్షేమమే లక్ష్యంగా అడుగులు

- సంక్షేమ పథకాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలైన బలం
- ఇసుక (కూపన్లు) తరలింపు పై అధికారులపై సీరియస్
- మండలంలో ఉన్న ఇసుకను నియోజకవర్గానికి మాత్రమే తరలించాలి
- ఏ గ్రామ సర్పంచి అయిన ఇసుక టాక్సీ అని వేలం పాటలు వేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
- డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్



నర్సింహుల పేట జనవరి 17 సూర్యా మేజర్ న్యూస్. ప్రజా ప్రభుత్వంతోనే సంక్షేమమే లక్ష్యంగా అడుగులు, సంక్షేమ పథకాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలైన అడుగులు, ఇసుక( కూపన్లు) తరలింపు పై అధికారులపై సీరియస్ డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న వేళ,అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళు ్లగా భావిస్తూ ప్రతి పేదవాడికి అండగా నిలుస్తున్నాం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్ స్పష్టం చేశారు.శనివారం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరిగిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రామచంద్రు నాయక్ మాట్లాడుతూ ఏ ఒక్క పేదవాడు ఆకలితో ఉండకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని హామీ ఇచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచి తెలంగాణ మోడల్ గా మారుతున్నాయని రామచందర్ నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, సామాన్యుడికి అందాల్సిన సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపకుండా కొనసాగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చి సన్న బియ్యం ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు.పదేళ్ల పాలనలో పేదవాడికి ఇల్లు కట్టించాలనే జ్ఞానం కూడా లేని అప్పటి పాలకులు, ఇప్పుడు అధికారం పోయిందన్న అక్కసుతో సోల్లు వాగుడు వాగుతున్నారని మండిపడ్డారు. పదేళ్లలో నియోజకవర్గానికి కనీసం 10 ఇళ్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు తమ ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రమేష్ బాబు, ఏ ఈ సుగుణాకర్, ఎస్ఐ సురేష్, ఎంపీడీవో రాధిక,ఎంపీ ఓ యాకయ్య,వివిధ ప్రభుత్వ అధికారులు సర్పంచ్ పెదమాముల యకయ్య,వివిధ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్లు,వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్,సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు దసురు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్,జిల్లా కాంగ్రెస్ నాయకులు, సోమిరెడ్డి, లింగారెడ్డి, వెంకన్న,మైనార్టీ ఎస్టీ, బిసి సెల్ మండల అధ్యక్షులు మహబూబ్ ఖాన్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, దేవస్థానం చైర్మన్ జైపాల్ రెడ్డి, షేర్ రామకృష్ణ పల్లెల శ్రీనివాస్ రావ్, ఎర్ర రవి,దురు యాకన్న, ఉపేందర్, డాక్టర్ యాకన్న,అల్వాల శ్రీనివాస్, కసా యాకన్నా, యాదగిరి, అనిల్ యాదవ్, యాకన్న, శ్రీను, ముకేష్, మునవార్,మధు, నరేష్,వెంకన్న,రమేష్,రాజేందర్, ఉప్పలయ్య యాదవ్,నవీన్,రాజు, సోమలింగం, లింగన్న, ఉపేందర్, వీరన్న,నరేష్,వెంకన్న పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేని కలిసిన రైల్వే సంఘ్ నేతలు



హనుమకొండ టౌన్, జనవరి 16 ,మేజర్ న్యూస్ సూర్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాజీపేట రైల్వే విశ్రాంత ఉద్యోగుల సంఘ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘ్ ప్రతినిధులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 20వ తేదీన రైల్వే విశ్రాంత సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వార్షికోత్సవ వేడుకలు, నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యేను వారు ఆహ్వానించారు. దీనికి సంబంధించిన అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు.సంఘ్ నాయకుల విన్నపానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సాను కూలంగా స్పందించారు. రైల్వే విశ్రాంత ఉద్యోగుల సమస్యలు, సంక్షేమం పట్ల ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్,రైల్వే సంఘ్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కృష్ణ మూర్తి, కార్యదర్శి సుధాకర్ రావు, కోశాధికారి చంద్ర్ మోహన్, ఉపాధ్యక్షులు నాగేష్, కుమార స్వామి, భాస్కర్, ఉప కార్యదర్శిలు దేవదాస్, బాబూ రాజ్,ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఇనగాలను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు







హనుమకొండ టౌన్, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య,ఇటీవల నూతనంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని శనివారం హనుమకొండ జిల్లా లోని పట్టణ, గ్రామాల ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువలతో ఘనంగా సన్మానించారు, అనంతరం ఇనగాల కాకతీయ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

# ఇనగాలను మర్యాదపూర్వకంగా కలిసిన వివిధ గ్రామాల ప్రజలు







హనుమకొండ, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య, ఇటీవల నూతనంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని శనివారం హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం లోని ల్యాదెళ్ల, పులిగిల్ల, సంగెం, గూడెపడ్, గవిచర్ల, గంగాదేవిపల్లి గ్రామాల ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇనగాల ప్రత్యక్ష సాక్షి క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

# గృహజ్యోతి పథకంతో పేదల ఇళ్లలో వెలుగులు

## - సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

లింగాలఘణపురం జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రజా ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ పేదల ఇళ్లలో వెలుగులు నింపుతోందని గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ పేర్కొన్నారు. ఉచిత విద్యుత్ లబ్ధి: రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 52,82,498 కుటుంబాలు జీరో విద్యుత్ బిల్లుల ద్వారా ప్రయోజనం పొందుతున్నాయి. పథకం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు ప్రజలు చెల్లించాల్సిన సుమారు రూ. 3,593 కోట్లను ప్రభుత్వమే భరించి, విద్యుత్ సంస్థలకు నేరుగా చెల్లించింది. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర మరియు



సంక్రాంతి పండుగ శుభాకాంక్షల గ్రీటింగ్ కార్డులను విద్యుత్ అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు: దామెర కావ్య ప్రభాకర్ (ఉపసర్పంచ్), రంజిత్ (ఏఈ విద్యుత్ శాఖ), ఎర్ర చంద్రం (కరెంట్ కాట్టర్), కుర్రేముల రమేష్, వేణు, కొమ్మరాజుల నర్సింహా, రామచంద్రం, ప్రశాంత్ మరియు ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేనున్నానని భరోసా

## -ఎమ్మెల్యే పరామర్శ ఆర్థిక సహాయం



గార్ల, 17 జనవరి సూర్య (మేజర్ న్యూస్) ఇటీవల ప్రమాద వశాత్తు బావిలో పడి మృతి చెందిన బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కొంత ఆర్థిక సహాయాన్ని స్వయంగా అందజేసి, నేనున్నానని బరోసా ఇచ్చిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య. శనివారం ఇల్లందు నించి నేరుగా గార్ల మండల పరిధి సీతంపేట పంచాయితీలోని అంకన్నగూడెం కు చెందిన పెండకట్ల అశోక్ ప్రమాదంతో వ్యవసాయ బావిలో పడి మృతి చెందింది సర్వత్ర తెలిసిందే. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే అక్కడికి చేరుకొని పరామర్శించారు. ఆయన వెంట తాజా-మాజీ ప్రజా ప్రతినిధులు, ఆ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ పనుల్లో నిమగ్నమైన నరేష్



గార్ల, 17 జనవరి సూర్య (మేజర్ న్యూస్) మండలంలో ఒక్కసారిగా అధిక విద్యుత్ సరఫరా కావడంతో ట్రాన్స్ఫారం కాలిపోయింది. దీంతో శనివారం రైతులకు, గృహములకు, వీధుల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఆ శాఖ మండల, జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సిరిపంగి కరంట్ నరేష్ తన పరికరాలు చేతభూని, తిరిగి విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పనుల్లో నిమగ్నమైండు. ఎట్టకేలకు లోపాలు సారి చేసి విధ్యుత్ సరఫరాను పునరుద్ధరణ చేయడంతో సర్వత్ర ఊపిరి పీల్చుకున్నట్లైలైంది.

# ఘనంగా మండల స్థాయి కబడ్డీ పోటీలు

## - ముఖ్యఅతిథిగా సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి డిసెంబర్ 17 మేజర్ న్యూస్): జనగామ పట్టణంలో వడ్లకొండ సర్పంచ్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు బచ్చన్నపేట నర్మట మండలం స్థాయి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడారంగాల్లో యువతీ యువకులు చురుకుగా పాల్గొన్నారని గ్రామంలో ప్రతి పండుగకు ప్రజలందరికీ అందుబాటులో ఉండి ముందుండి నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలు పొంది అభివృద్ధిలో రాణించాలి ఎమ్మెల్యే

## - రూ. 34.33 లక్షల చెక్కులు పంపిణి



గార్ల, 17 జనవరి సూర్య (మేజర్ న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకుంటూ.. అభివృద్ధిలో రాణించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరి చేసిన కల్యాణ లక్ష్మి పథకం ద్వారా -రూ. 28. 03, సీ ఎం ఆర్ ఎఫ్ ద్వారా రూ. 06. 30. మొత్తం రూ. 34. 33లక్షలు ఎంపికైన లబ్ధిదారులకు గార్ల మేజర్ సర్పంచ్ భానోత్ పార్వతిహతీరామ్ నాయక్, తహసీల్దార్ శారధ, ఎంపిడిఓ మంగమ్మలతో కలిసి శనివారం స్థానిక మేజరు పంచాయతీ కార్యాలయంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సమగ్ర ప్రజా అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు నాయక్, మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు నాయక్, గార్ల మాజీ సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, ఆ పార్టీ మండల, కార్యనిర్వాహక అధ్యక్షులు దానియకుల రామారావు, తాళ్ళపల్లి కృష్ణ గౌడ్, నాయకులు, కార్యకర్తలు జి వెంకట్ రెడ్డి, శంషాబాద్ బేగం, సర్పంచ్ వీర్య నాయక్, కే కుమార్ గౌడ్, కత్తుల ప్రశాంత్ మాదిగ, పిల్లలమర్రి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జీడి ఐలయ్య పార్థివదేహానికి నివాళులు



దేవరుప్పుల జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన జీడి ఐలయ్య మరణించగా శనివారం వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన గ్రామ సర్పంచ్ భాషిపాక రాములు మాజీ సర్పంచ్ సుడిగెల హనుమంతు మాజీ ఎంపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ నక్క రమేష్ మండల కోప్షన్ సభ్యులు ఎండి మజార్ పాషా ఏరువ రైఫిల్ రెడ్డి సులుగూరి మహేష్ పోతిరెడ్డి అంజిరెడ్డి ఉడుత రాజకుమార్ ఉప సర్పంచ్ నక్క రేణుక కొమురయ్య వార్డు సభ్యులు బస్వ అజయ్ నీలసర్ప ప్రభాకర్ భాషిపాక సతీష్ భాషిపాక ఉప్పలయ్య పడమటింటి బాలనరసయ్య శీతాల గట్టయ్య కాశబోయిన నగేష్ మాసంపల్లి మల్లాజీ పడకంటి ఆంజనేయులు ఇల్లెందుల అనిల్ సుడిగెల మహేష్ మునగాల లక్ష్మీనారాయణ షాద మొగులయ్య సులుగూరి రవి వంగూరి వెంకన్న పడమటింటి కొమురయ్య భాషిపాక సోమయ్య బాషిపాక అంజయ్య పడమటింటి బిక్షపతి భాషిపాక నరసయ్య జెరిపోతుల ప్రభాకర్ బోనగిరి శ్రీను భాషిపాక అశోక్ తాళ్లపెల్లి కొండయ్య చింత మహేశ్ దండేపల్లి రాములు భాషిపాక రాములు గువ్వల సోమయ్య బొంగు బిక్షపతి పడమటింటి పోషయ్య నల్ల పోషయ్య గ్రామస్తులు తదితరులు.

# 108 వాహనం తనిఖీ

## - ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - జిల్లా ప్రోగ్రాం మేనేజర్ బత్తిని మహేష్







దంతాలపల్లి,జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల 108 వాహనాన్ని జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ బత్తిని మహేష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనంలోని మెడిసిన్ తో పాటు మూడు నెలల కాలం అందించిన సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనంలో కావాల్సిన మందులను అందుబాటులో ఉంచుకుంటూ కాల్ వచ్చిన వెంటనే స్పందించి వాహనం బయలుదేరాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందించాలని, నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. కార్యక్రమంలో ఈఎంటి బిక్షపతి, పైలట్ రజనీకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాకర్స్ ఇంటర్నేషనల్ కేబినెట్ ప్రమాణ స్వీకారం




నర్సంపేట, జనవరి 17 సూర్య (మేజర్ న్యూస్) : నర్సంపేటలోని సిటిజన్స్ క్లబ్‌లో నిర్వహించిన వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ 40వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా--303 కేబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం నర్సంపేటలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డా. పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ (ఎంజిఎఫ్) జిల్లా గవర్నర్‌గా, ఆయన కేబినెట్ సభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మరియు ప్రమాణ స్వీకార అధికారిగా వాకర్స్ ఇంటర్నేషనల్ 2026 అధ్యక్షుడు, గోల్డ్ డోనర్ డా. పి. రవి రాజు (ఎం జి ఎఫ్) హాజరై కేబినెట్ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రత్యేక అతిథులుగా వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడిగా ఎన్నికైన రవి కృష్ణారావు (ఎంజిఎఫ్), మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా. ఎ. మోహన్ రావు, బాలాజీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డా. ఎ. రాజేందర్ ప్రసాద్ రెడ్డి, వాకర్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు దేశినేని లక్ష్మీనారాయణ (ఎంజిఎఫ్) పాల్గొని నూతన కేబినెట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గౌరవ అతిథులుగా మురళీ కృష్ణ, పి. యెల్లగౌడ్, కె. భరత్, జె. గోపాల్ రెడ్డి, టి. కుమారస్వామి, ఎన్. మనోహర్ రెడ్డి, కొనేటి రవి రాజు, సి. ముని కృష్ణ యాదవ్, కె. రాజు తదితర వాకర్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఆరోగ్య పరిరక్షణలో వాకింగ్ ప్రాముఖ్యతను ప్రజల్లో విస్తృతంగా చాటాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్‌కు చెందిన గత అధ్యక్షులు, జిల్లా గవర్నర్లు, రీజినల్ కౌన్సిలర్లు, వివిధ ప్రాంతాల వాకర్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భోజన కార్యక్రమం నిర్వహించారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



దంతాలపల్లి, జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య):దంతాలపల్లి మండలంలోని బొడ్లాడ గ్రామానికి చెందిన జలగం చిలకమ్మ వృద్ధాప్యంతో శనివారం మృతి చెందగా,బాధిత కుటుంబాన్ని ఏఎంసి వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు బట్టు నాయక్,నాయకులు సంపేట రాము గౌడ్,మద్దుల రాం రెడ్డి పరామర్శించారు. చిలకమ్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులు ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్,బొడ్లడా గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకన్న,ఉపసర్పంచ్ బోడపట్ల సతీష్ తదితరులు ఉన్నారు.

# పాలకవర్గం మొదటి సమావేశం

- ప్రణాళిక బద్ధంగా పనులను పూర్తి చేసుకుందాం
- కలిసికట్టుగా పని చేద్దాం అభివృద్ధి పదంలో తీసుకెళ్దాం
- సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



కొడకండ్ల,జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య)కొడకండ్లగ్రామంలో పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యలను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసుకుందామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో జరిగిన పాలక వర్గ సమావేశం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వచ్చే వేసవి దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో తాగునీటి సరఫరా మరమత్తులు, డ్రైనేజీ, వీధి దీపాలు, స్పెషల్ డ్రైవ్ ద్వారా చేస్తున్నట్లు తెలిపారు. శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, బస్టాండ్ మరమత్తులు , పలు ఇతర పనులను ప్రాధాన్యత పరంగా పూర్తి చేయాలని అన్నారు. సమావేశంలో లో ఉపసర్పంచ్ ఎండి షన్న, కార్యదర్శి మహేష్ కుమార్, వార్డ్ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# హమాలీ సంఘానికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు



లింగాలఘణపురం జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామంలోని హమాలీ సంఘం సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు అండగా నిలిచారు. ఈ నెల 18వ తేదీన జరగనున్న అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాలకు హమాలీ సంఘం కమిటీ సభ్యులు హాజరవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని, ఆయన శనివారం వారికి ఆర్థిక సహాయాన్ని హమాలీ సంఘం కార్యక్రమాల కోసం 5,000 రూపాయల నగదును ఆంజనేయులు స్వయంగా కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు, గ్రామ ప్రముఖులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ కింద సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జనవరి 17.బయ్యారం మండల కేంద్రంలోని 13 వార్డు,14 వార్డు పరిధిలో ఎన్ఆర్ ఈజీఎస్ కింద సిసి రోడ్డు పనులకు రూ10లక్షలు మంజూరు అయినట్లు బయ్యారం మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ తెలిపారు. శనివారం సిసిరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏనుగుల ఉమ,13వ వార్డు సభ్యులు బందెల కళింగ రెడ్డీ,14వ వార్డు సభ్యులు పెద్దినేని శాంత,వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూలుకూరి వీరారెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేలాగిరెడ్డి,బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,కట్కూరి సోమిరెడ్డి, తుపాకుల సతీష్,నీలమ్మ, శ్రీనివాస్ రెడ్డి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జనగామ పట్టణ కుమ్మరి సంఘం ఎన్నిక





జనగామ జిల్లా సూర్య (ప్రతినిధి జనవరి 17 మేజర్ న్యూస్) : జనగామ పట్టణ స్థానిక కుమ్మరి సంఘం సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గము ను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా తాడూరు కేశవులు ,అధ్యక్షులుగా నిడిగొండ కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పాల బిందల రమేష్, కోశాధికారిగా కొర్నపాక సత్య కుమార్, ఉపాధ్యక్షులుగా నిడిగొండ విజయకుమార్, సహాయ కార్యదర్శిగా పాల బిందల రాజు, గౌరవ సలహాదారులుగా నిడిగొండ రాములు, నిడిగొండ ముత్యాలు మరియు ఇతర కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులను సభ్యులందరూ అభినందించడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కుమ్మరి కులస్తుల అభివృద్ధికి పాటుపడతామని హామీ ఇవ్వడం జరిగింది.

# తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్బంగా పండ్లు, బ్రెడ్ పంపిణీ

- తెలంగాణ భవిష్యత్తు సిఎం తీన్మార్ మల్లన్న
- టీఆర్పీ జిల్లా కార్యదర్శి చిర్ర వీరాస్వామి



లింగాలఘణపురం జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జనగామలోని రాజరాజేశ్వరి అనాథ వృద్ధాశ్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జనగాం జిల్లా కార్యదర్శి చిర్ర వీరస్వామి మాట్లాడుతూ మల్లన్న ఆరోగ్యంతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ, రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి అవ్వాలని పేదవారి బతుకులు మార్చాలని ఆశిస్తున్నామని, నిరుద్యోగ యువత కోసం అనునిత్యం తపన పడే మల్లన్నగారు ఎన్నో అక్రమ కేసులను ఎదుర్కొని ఎమ్మెల్సీ గా ఎన్నికై ప్రజలకోసం తన గళం గట్టిగా విప్పుతున్నాడని, మల్లన్న నాయకత్వాన్ని ప్రజలు బలపర్చాలని అయన అన్నారు. కార్యక్రమం లో లింగాలఘణపురం పార్టీ అధ్యక్షులు శాడ నరేష్, ప్రధాన కార్యదర్శి ఆకుల నర్సిములు, కేమిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆగమోక్తంగా త్రిశూల స్నానం

**- కన్నుల పండువగా త్రిశూల స్నాన ఘట్టం**
**- నేడు అగ్ని గుండాలు.. స్వామివారి గ్రామ పర్యటన**



భీమదేవరపల్లి, జనవరి 17(మేజర్ న్యూస్ సూర్య ):కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శనివారం త్రిశూల స్నాన ఘట్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. "వీరభద్రా శరభో శరభ" అంటూ మారుమోగిన నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. కోనేరులో స్వామివారికి అర్చకులు శాస్త్రోక్తంగా స్నానమాచరింపజేస్తున్న ఘట్టాన్ని తిలకించిన భక్తులు తన్మయత్వంతో పులకించిపోయారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం సందర్భంగా ఆలయంలో ముందుగా గణపతిపూజ, గవ్యాతం, మహాపూర్ణాహుతి, అవభృత స్నానం నిర్వహించగా అనంతరం త్రిశూల స్నాన కార్యక్రమాన్ని యాగ్నికులు, అర్చకులు ఘనంగా చేపట్టారు. వేద మంత్రోచ్చారణల నడుమ సాగిన ఈ ఘట్టం భక్తజన సందోహాన్ని విశేషంగా ఆకట్టుకుంది. వీరభద్ర స్వామి పల్లెర కార్యక్రమాన్ని రాయచోటి వీరశైవులు, యాగ్నికులతో పాటు ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. త్రిశూల స్నానమాచరించడం ద్వారా శరీర పీడలు, శత్రు పీడలు నివారిస్తాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ విశ్వాసంతో వివిధ జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు స్వామివారి దర్శనం కోసం క్యూ లైన్లలో బారులు తీరారు. ఈ కార్యక్రమంలో జాతర చైర్మన్ బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, ఆలయ ఈవో కిషన్ రావు, సీఐ పులి రమేష్, ఎస్ఐలు రాజు, దివ్య, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు కంచనపల్లి రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు, వీరభద్రయ్య, తాటికొండ వినయ్ శర్మ, శ్రీకాంత్, రమేశ్, సందీప్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



నేడు అగ్నిగుండాలు..వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి ఘట్టంగా అగ్నిగుండాల కార్యక్రమాన్ని ఆదివారం తెల్లవారు జామున ఉదయం 4 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కిషన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ముందుగా స్వామివారికి అభిషేకం నిర్వహిస్తారు. అనంతరం హైదరాబాద్‌కు చెందిన భంగిమటం పరమేశ్వరయ్య ఆధ్వర్యంలో అగ్నిగుండాల కార్యక్రమం వైభవంగా సాగనుంది. సాయంత్రం స్వామివారి గ్రామ పర్యటనతో బ్రహ్మోత్సవాల ప్రధాన కార్యక్రమాలు ముగియనున్నాయి.

## ఇల్లందు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకుపల్లి నరేందర్ సస్పెన్షన్ ఎత్తివేత



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 17. ఇల్లందు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకుపల్లి నరేందర్ ని పలు కారణాల రీత్యా అధ్యక్ష బాధ్యతల నుంచి నరేందర్ ని గతంలో సస్పెండ్ చేస్తూ తెలంగాణ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ప్రకటన విడుదల చెయ్యడం తెలిసిందే.తెలంగాణ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ జారీ చేసిన షోకాజ్ నోటీస్ కి నరేందర్ ఇచ్చిన వివరణ సంతృప్తి చెంది ఎలాంటి తప్పు జరగలేదని నిర్ణయానికి వచ్చిన తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ నల్గొండ,ఖమ్మం,సూర్యాపేట,భద్రాద్రి కొత్తగూడెం ఇంచార్జ్ పొన్నం తరుణ్ శుక్రవారం సస్పెన్షన్ ఎత్తివేత ప్రకటన విడుదల చేసినట్లు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ శనివారం మీడియాకు తెలిపారు.

## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సర్పంచుల సన్మాన సభను జయప్రదం చేద్దాం

**- కల్నల్ డా.బిక్షపతి గౌరవ అధ్యక్షులు**



జనగామ జిల్లా సూర్య (ప్రతినిధి జనవరి 17 మేజర్ న్యూస్) : జనగామ జిల్లా కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జనగామ జిల్లాలోని నూతనంగా గెలిచిన బీసీ ఎస్సీ ఎస్టీ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లను సన్మానించే కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరనీ బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కల్నల్ డాక్టర్ బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి సారి జనగామ జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న సభ కావున జనగామ జిల్లాలోని బీసీ ఎస్సీ ఎస్టీ సర్పంచ్ ఉప సర్పంచ్ లు అందరూ పాల్గొనాలని బీసీ జేఏసీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న , ఎంపీ ఆర్ కృష్ణయ్య, మంద కృష్ణ మాదిగ, బీర్ల ఐలయ్య ప్రభుత్వ విప్ , మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య బీసీ రాష్ట్ర నేత హాజరు కానున్నారు కావున జనగామ జిల్లాలోని బీసీసీ ఎస్టీ సర్పంచులు ఉపసర్పంచ్లు పెద్ద ఎత్తున పాల్గొనాలనీ తెలిపారు. కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ కన్వీనర్లు జాయ మల్లేష్, మంగళంపల్లి రాజు, పండగ హరీష్, కట్ల సదానందం, పాశం శ్రీశైలం, కుమార్ యాదవ్ , ప్రశాంత్ యాదవ్, దిగోజు సాంబచారి, లింగాల ఘనపురం మండలం అధ్యక్షులు చౌదరిపల్లి శేఖర్, గంగా భవాని, నల్ల రాహుల్, చిర్రా వీరస్వామి, మామిండ్ల అంజన్న షాడ నరేష్ పాల్గొన్నారు.

## గజ్జి నాగయ్య భౌతికదేహానికి నివాళులు



దేవరుప్పుల జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చిరు వ్యాపారి గజ్జి నాగయ్య (70) అనారోగ్య కారణంతో మరణించగా శనివారం వారి భౌతికదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన గ్రామ సర్పంచ్ చింత రవి. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు చింత లక్ష్మయ్య బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లబోయిన గిరి యాదవ్ ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి మహేష్ పార్టీ నాయకులు బిళ్ళ యాదవ రెడ్డి తాళ్లపల్లి యాదగిరి మరాఠీ క్రిష్ణ ఈదునూరి శేఖర్ రెడ్డి మొలుగూరి సోమనర్సయ్య మరాఠి కొండయ్య మహమ్మద్ పాషా కెమిడి సోమయ్య యువజన నాయకులు గుండె రమేష్ ఎల్లబోయిన మహేష్ గాదరి శ్రీకాంత్ రెడ్డిరాజుల లక్ష్మణ్ బండ వంశీ చింత శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఫర్టిలైజర్ అసోసియేషన్



దేవరుప్పుల జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన హమాలీ కార్మికుడు దండెంపల్లి సోమేశ్వర్ గతవారం మరణించగా శనివారం వారి ఇంటికి వెళ్ళి సోమేశ్వర్ చిత్రపటానికి పూలుచల్లి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేసిన దేవరుప్పుల ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు. అలాగే 25 కేజీల బియ్యాన్ని అందజేసిన బిళ్ళ తిరుపతి రెడ్డి. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు ఎల్లబోయిన గిరి యాదవ్ నీలారపు రాజు బిట్ల వేణు నడిదే సీతారాంరెడ్డి వేల్పుల ప్రకాష్ బెలిదే రామనారాయణ గ్రోమోర్ సైదులు జక్కుల కుమార్ ఏఐటియూసి మండల అధ్యక్షుడు గోడిశాల శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కారుపోతుల శ్రీను కార్మికులు చిట్టబోయిన రమేష్ ఉప్పుల జెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాటికల్లు సూపర్

**- తాటికల్లు ఆరోగ్య ఔషదం**
**- దేవతలనాటి సురా పానకం**
**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



కొడకండ్ల,జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండలం నర్సింగాపురం గ్రామంలో లిమాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్యటనలో భాగంగా అక్కడే ఉన్న నర్సింగాపురం గ్రామ బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త చిత్తలూరు వెంకటయ్య తాటికల్లు తాగాలని సూచించడంతో కార్యకర్త కోరిక మేరకు మాజీ మంత్రి తాటికల్లు తాగారు.తాటికల్లులో ఔషధంగా గుణాలు ఉన్నాయని శాస్త్రవేత్తల పరిశోధనల్లో తేలింది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, మండల, గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సేవలు

## - ఏసుప్రభు దీవెనలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి
## - పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి



ఆత్మకూరు జనవరి 17, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండలంలోని అక్కంపేట గ్రామ ఐ పి సి చర్చ్ పాస్టర్ ఆధ్వర్యంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆత్మకూర్-దామెర మండలాల పాస్టర్స్ ఐక్య క్రిస్మస్ వేడుకలను కేక్ కట్ చేసి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంలో కులమతాలకు అతీతంగా ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే అక్కంపేట గ్రామానికి చెందిన 11వ వార్డు మెంబర్ సిలువేరు కవిత ప్రసాద్ దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసుకున్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి వారి నివాసంలో వారిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి అధైర్య పడకండి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, సర్పంచులు ముద్దం సాంబయ్య, షబానా అబ్దుల్ గఫూర్, గంగుల మహేందర్, మాజీ జడ్పిటిసి కక్కెర్ల రాధికా రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్దం కృష్ణంరాజు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు



# వీరన్న ఆలయంలో అదుపు తప్పిన దర్శనాలు!

## - పోలీసు బలగాల కొరతతో ఆలయంలో అస్తవ్యస్థం
## - టికెట్ లేకుండానే ప్రత్యేక దర్శనాలు!



భీమదేవరపల్లి, జనవరి 17(మేజర్ న్యూస్ సూర్య): కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నప్పటికీ, శనివారం చోటుచేసుకున్న పరిణామాలు ఆలయ పరిపాలన లోపాలను స్పష్టంగా బయటపెట్టాయి. వేలాదిగా తరలివచ్చిన భక్తులను నియంత్రించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా ఇలాంటి భారీ ఉత్సవాల సమయంలో భద్రత, క్యూలైన్ క్రమశిక్షణ, దర్శన విధానాలపై స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. అయితే ఈసారి ప్రత్యేక దర్శనం క్యూలైన్లలో టికెట్ లేకుండానే భక్తులు పెద్ద సంఖ్యలో వెళ్లడం, బయటికి వెళ్లే ద్వారాల నుంచే లోనికి ప్రవేశించడం వంటి ఘటనలు ఆలయ నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ముఖ్యంగా పోలీసు బలగాల కొరత పరిస్థితిని మరింత చేదుగా మార్చింది. ఒకేసారి గేట్లు తెరుచుకోవడం, ఎక్కడికక్కడ భక్తులు గుంపులుగా లోపలికి చొచ్చుకుపోవడంతో గర్భగుడి పరిసరాలు తీవ్ర రద్దీతో నిండిపోయాయి. ఇది కేవలం గందరగోళ పరిస్థితి వరకే పరిమితం కాలేదు. ప్రత్యేక దర్శనం క్యూలైన్లలో టికెట్ లేకుండా భక్తులు ప్రవేశించడంతో ఆలయానికి రావాల్సిన ఆదాయానికి గండిపడిందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఉత్సవాల సమయంలో వచ్చే ఆదాయం ఆలయ అభివృద్ధి, నిర్వహణకు కీలకమైనదిగా భావిస్తే, ఈ నిర్లక్ష్యం ఆర్థికంగా కూడా నష్టం కలిగించిందని చెప్పవచ్చు. ఇక ఆలయ అధికారులు పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు తగిన చర్యలు చేపట్టకపోవడం, అంటి ముట్టనట్లుగా వ్యవహరించారన్న భావన భక్తుల్లో అసంతృప్తిని పెంచింది. ముందస్తు ఏర్పాట్లు, స్పష్టమైన బాధ్యతల కేటాయింపు, పోలీసు సమన్వయం లేకపోవడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.మొత్తంగా చూస్తే, బ్రహ్మోత్సవాల వైభవానికి భక్తుల అపార విశ్వాసం నిదర్శనంగా నిలిచినా, అదే సమయంలో ఆలయ పరిపాలనలోని లోపాలు బయటపడ్డాయి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, అధికారులు పాఠాలు నేర్చుకుని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతిపై వెళ్లిన పెసర లక్ష్మీనారాయణ



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 17.బయ్యారం మండల తాహశీల్దార్ కార్యాలయంలో గత మూడు సంవత్సరాలుగా జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పెసర లక్ష్మీనారాయణ ఈ మధ్యకాలంలో సీనియర్ అసిస్టెంట్ (ఆర్ఐ)గా పదోన్నతి పొంది రిలీవ్ అయినట్లు మండల తాహశీల్దార్ నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో నిబద్ధతగా తమ విధులు నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణకి మండల తాహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో గ్రామ పరిపాలన అధికారులు,సీనియర్ అసిస్టెంట్,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాల రద్దుకు దేశవ్యాప్త ఉద్యమంలో సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూ



నల్లబెల్లి, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య, కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన లేబర్ కోడ్స్, వీఆర్ రాంజీ చట్టం, జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూ సంఘాలు పిలుపునిచ్చాయి.ఈ ఉద్యమంలో భాగంగా జనవరి 7 వరకు గ్రామాల్లో విస్తృత ప్రచారం, జనవరి 8 నుంచి 18 వరకు జీపు జాత కార్యక్రమాలు, జనవరి 19న జిల్లా కేంద్రాల్లో భారీ నిరసన ప్రదర్శనలు, బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు.దీనిలో భాగంగా నల్లబెల్లి బస్టాండ్‌లో జీపు జాత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు కార్మిక సంఘాల నాయకులు, సీపీఐ, సీపీఎం కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న ఈ ఆందోళనలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.జనవరి 19న జరిగే కార్మిక పరిషత్ -- ఐక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రాల్లో నిర్వహించే నిరసన ప్రదర్శనలు, బహిరంగ సభల్లోవేలాదిగా హాజరైఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఆర్థిక అసమానతలు తొలగాలి

## - జిల్లా డిటిఎఫ్ ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ రెడ్డి



నల్లబెల్లి, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య : భారతదేశంలో బహుళమైన ఆర్థిక అసమానతులతో కూడిన సమాజం ఉంది ప్రైవేటీకరణ సరళీకరణ ప్రపంచీకరణ భాగంగా భారతదేశంలో అనేకమైన ఆర్థిక అసమానతలు ఉన్నాయి ఒక సామాన్య వ్యక్తి తన సంపాదనలో 80శాతం విద్య వైద్యానికే. ఖర్చు చేస్తున్నారు ఉద్యోగుల పిల్లలైనా కార్మికుల పిల్లలైనా రాజకీయ నాయకుల పిల్లలైనా క్లర్క్ నుండి కార్యదర్శి వరకు వార్డు మెంబర్ నుండి ప్రధానమంత్రి వరకు అందరికీ ఒకే రకమైన కామన్ స్కూల్ విధానాన్ని అమలుపరచాలని వరంగల్ జిల్లా డిటిఎఫ్ ఉపాధ్యక్షులు శ్రీ దొంగరి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు అనేకమైన బహుళ రకమైన కార్పొరేట్ స్కూల్స్ కార్పొరేట్ పాఠశాలలు ఇంటర్నేషనల్ స్కూల్స్ వివిధ కులాల హాస్టల్స్ సోషల్ వెల్ఫేర్ గురుకులాలు కస్తూర్బా స్కూల్స్ మోడల్ స్కూల్స్ భిన్న రకాలైన స్కూల్స్ తో సమాజాన్ని కుల పరంగా మతపరంగా విడగొట్టే విద్యా విధానానికి ఉద్వాసన పలకాలన్నారు ఒకే రకమైన విద్యా విధానం ఒకే రకమైన పాఠశాలను దేశం మొత్తం ఒకే విధంగా ఉండాలని ప్రైవేట్ కావాలని ప్రభుత్వ రంగంలోనే విద్యా విధానం ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందుల గోవర్ధన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పూజారి రవి యాకూబ్ రెడ్డి ఫ్రాన్సిస్ సునీత కిషన్ మనోహర స్వామి రమేష్ అరుణాదేవి సుధారాణి రమేష్ వాల్యా శ్రీనివాస్ కైలాసం పాల్గొన్నారు

# కక్షపూరిత రాజకీయం వద్దు

## - ఎస్సారెస్పీ భూముల పరిరక్షణ ఎవరిది
## - బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి



నల్లబెల్లి, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య : నల్లబెల్లి మండలంలో ఎస్సారెస్పీ భూముల పరిరక్షణలో ఎందుకు వివక్షత జరుగుతుందని, కెనాల్ హద్దుల నిర్ణయంలో అధికారుల తీరు ఏకపక్షంగా మారిందని, నల్లబెల్లి గ్రామాన్నే లక్ష్యంగా చేసుకోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఎందుకు ఉంటున్నాయని, బాధితులకు బిఆర్ఎస్ పార్టీ మద్దతుగా ఉంటుంది. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి స్పష్టం చేశారు . ఎస్సారెస్పీ డిబిఎం-38 కెనాల్ భూముల పరిరక్షణ విషయంలో ఇరిగేషన్ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారుల తీరుపై పలు ప్రశ్నలు సంధించారు. కేవలం ఇది రాజకీయ కక్షగా ఆయన ఆరోపించారు. ఒక అవగాహన లేని రాజకీయ వ్యక్తి అధికార పార్టీ అండదండలతో కుళ్ళు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. నిజా నిజాలు తెలుసుకొని అధికారులు మలుసుకోవాలని ఆయన సూచించారు అధికార పార్టీలో ఉంటూ ప్రజా సమస్యలు పట్టించుకోకుండా నల్లబెల్లి గ్రామంలో ఒక భూ సమస్య కొనుగోలు విషయంలో మోసపూరితంగా వ్యవహరించి తప్పుదోవ పట్టించి ఆర్థిక అరాచకాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు విషయంలో లక్షల రూపాయలు కాజేసి కొత్త రాజకీయాలకు తెర లేపాడని పేర్కొన్నారు. గీసుకొండ నుంచి భూపాలపల్లి జిల్లా వరకు విస్తరించి ఉన్న కెనాల్‌కు సంబంధించి, అధికారులు కేవలం నల్లబెల్లి గ్రామానికే పరిమితమై హద్దులు కేటాయించడం అన్యాయమని సారంగపాణి అన్నారు. కెనాల్ ప్రారంభం నుంచి చివరి వరకు రైట్-లెఫ్ట్ హద్దులను శాస్త్రీయంగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పట్టా భూములు కలిగిన రైతులను, ఇళ్లలో నివసిస్తున్న సామాన్యులను నోటీసులతో భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామమైన నల్లబెల్లిలోనే ఈ తరహా చర్యలు చేపట్టడం వెనుక రాజకీయ కోణం ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కేవలం కొంతమందిని లక్ష్యంగా చేసుకుని నోటీసులు ఇవ్వడం వెనుక ఉన్న రాజకీయ ఒత్తిళ్లపై అధికారులు సమాధానం చెప్పాలన్నారు. కాలువ భూముల పరిరక్షణకు బీఆర్ఎస్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని, పట్ట దారుల నుండి కొనుగోలు చేసిన బాధితులకు పార్టీ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. అయితే, నిబంధనల పేరుతో కేవలం ఒకే ప్రాంతాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ వైఖరి మార్చుకోకపోతే బాధితుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఉడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీటీసీ జన్నుజయరావు, మాజీ సర్పంచ్ గుండాల కుమార స్వామి,సర్పంచ్ లు నాగెల్లి జ్యోతి ప్రకాష్, పులి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, వార్డు సభ్యులు పరికి కోర్నేలు , కనకం నవీన్, నాగేల్లి అనిల్, పిట్టల ప్రవీణ్, బూస లక్ష్మణ మూర్తి, మైలగని కుమార స్వామి, డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ నాగెల్లి శ్రీనివాస్, సట్ల శ్రీనివాస్ గౌడ్,గోనెల నరహరి, బత్తిని బిక్షపతి,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ స్వామికి గద సమర్పించిన మాజీ సర్పంచ్
### - అమెరిశెట్టి వీరేందర్



తరిగొప్పుల జనవరి 17 : అక్కరాజుపల్లి గ్రామంలో ఉన్న ప్రసిద్ధ హనుమాన్ దేవాలయంలో శనివారం రోజు గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ అమెరిశెట్టి వీరేందర్ గారు కుటుంబ సమేతంగా స్వామివారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి గద బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా అమెరిశెట్టి వీరేందర్ మాట్లాడుతూ మన అక్కరాజుపల్లి గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిన హనుమాన్ దేవాలయం భక్తులకు అపారమైన నమ్మకం, ధైర్యం, శక్తిని అందిస్తోంది. ఆంజనేయ స్వామి భక్తి, త్యాగం, సేవాభావానికి ప్రతీక. స్వామి చేతిలోని గద శక్తి, ధర్మం, ధైర్యానికి సంకేతం. ఆ గదను స్వామివారికి బహుకరించడం ద్వారా మా కుటుంబంతో పాటు గ్రామ ప్రజలందరిపై స్వామి కృప నిలవాలని మనస్ఫూర్తిగా ప్రార్థించాము" అని తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, "హనుమాన్ స్వామి ఆశీస్సులతో అక్కరాజుపల్లి గ్రామం ఎల్లప్పుడూ సుఖశాంతులతో, ఐక్యతతో, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను. యువత ధర్మ మార్గంలో నడిచి, కష్టపడే స్వభావాన్ని అలవర్చుకొని సమాజానికి మంచి దిశ చూపాలి. గ్రామంలో శాంతి భద్రతలు, పరస్పర సహకారం మరింత బలపడాలని, ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని స్వామివారిని ప్రార్థిస్తున్నాను" అన్నారు. ఈ ప్రత్యేక పూజలు, గద బహుకరణ కార్యక్రమం గ్రామంలో భక్తి భావాన్ని మరింత పెంపొందించగా, దేవాలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక శోభతో వెలుగొందింది. స్వామి కృపతో అక్కరాజుపల్లి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

## ప్రజల క్షేమమే మాకు ముఖ్యం
### - వార్డులో పిచ్చి చెట్లను తొలగించిన వార్డు సభ్యులు





శాయంపేట, జనవరి 17,మేజర్ న్యూస్ సూర్య : ప్రజా సంక్షేమమే ముఖ్యంగా భావించి, తమపై నమ్మకం ఉంచి గెలిపించిన వార్డు ప్రజల క్షేమం కోసం వార్డులలో పేరుకుపోయిన పిచ్చి చెట్లను, సైడ్ కాలువలను గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ఆరవ వార్డు సభ్యులు పరిమళ నోములేశ్వర్, ఏడవ వార్డు సభ్యుడు కొత్తపల్లి రవి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా వార్డులలో పిచ్చి చెట్ల తో పాటు చెత్త పేరుకుపోయిందని తెలిపారు. తమ అధికారం చేపట్టిన తర్వాత వార్డులలోని ప్రజలు క్షేమంగా ఉండాలని, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వార్డులలో పేరుకుపోయిన చెత్తను, పిచ్చి మొక్కలను గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి శుభ్రం చేయించడం జరిగిందన్నారు. ఇకముందు కూడా ఎప్పటికప్పుడు వార్డులను శుభ్రంగా ఉంచేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజాసంక్షేమ కోసం పాటుపడతామని అన్నారు

## నమస్తే తెలంగాణ విలేకరి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు



కొడకండ్ల,జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్లమండలం లోని నమస్తే తెలంగాణ విలేకరి దండంపల్లి శ్రీనివాస్ నానమ్మఅయినటువంటి దండెంపల్లి లక్ష్మి ఇటీవలే మరణించగా శనివారం వారి గ్రామము నర్సింగాపురానికి వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటాని కి పూలమాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో జిల్లా,మండల, గ్రామ నాయకులు ఉన్నారు.

## నల్లబెల్లి గ్రామంలో షటిల్ క్రీడాకారులకు బహుమతుల ప్రధానోత్సవం



నల్లబెల్లి ,జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య, సంక్రాంతి సందర్భంగా నల్లబెల్లి ,దుగ్గొండి మండల స్థాయి షెడ్యూల్ టోర్నమెంట్ నల్లబెల్లి గ్రామ సర్పంచ్ నాగేల్లి జ్యోతి ప్రకాష్ ఆధ్వర్యంలో పివి సింధు బ్యాట్మెంటన్ క్లబ్ నిర్వహించగా శుక్రవారం బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బానోతు సారంగపాణి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ పోటీలు నిర్వహించుకోవడం వల్ల గ్రామాల మధ్యన మరియు క్రీడాకారుల మధ్యన స్నేహ పూరితమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. యువత సన్మార్గంలో నడవడానికి, తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి మంచి అవకాశం గా ఉంటుందని అన్నారు. మొదటి బహుమతి విజేతలు పండగ తరుణ్ , కొత్త గట్టు గణేష్ ,రెండవ బహుమతి విజేతలు గా సామల రాజు,పులి ఉదయ్ లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నల్లబెల్లి గ్రామ సర్పంచ్ నాగేల్లి జ్యోతి ప్రకాష్, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం యాదవ్ ,మాజీ సొసైటీ డైరెక్టర్ సట్ల శ్రీనివాస్ గౌడ, చింతకింది కుమారస్వామి, బత్తిని మల్లయ్య, పివి సింధు బ్యాట్మెంటన్ క్లబ్ అధ్యక్షుడు బోడిగే వంశీ,బొమ్మకంటి అనిల్,శ్రీ లతోపాటు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్లానిటోరియం పునరుద్ధరణ పనులను పూర్తి చేయండి
### - నగర మేయర్ గుండు సుధారాణి
### - కమిషనర్‌తో కలిసి ప్లానిటోరియం పనుల పరిశీలన



వరంగల్ టౌన్, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య : ప్లానిటోరియం పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ఆవరణలో గల ప్లానిటోరియం



అభివృద్ధి పనులను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పనుల పురోగతి స్థితి గతులను మేయర్, కమిషనర్ లకు అధికారులు వివరిస్తూ మొత్తం పనులు చివరి దశకు చేరుకున్నాయని, ఇంటీరియర్ పనులు పూర్తి అయ్యాయని సివిల్ పనులు కూడా పూర్తి కావోచ్చాయని తెలుపగా మేయర్ మాట్లాడుతూ మిగతా పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమం లో ఈ ఈ రవి కుమార్ ,డి ఈ లు రాజ్ కుమార్ ,రాగి శ్రీకాంత్, ఏ ఈ లు సంతోష్ కుమార్, నరేష్ పాల్గొన్నారు.